# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 224 | ఆదివారం 10 -08 -2025 | పేజీలు : 12 | వెల-3



## " వామ్మో "
## హోంగార్డ్ మజాకా

2లో

## పోలీసుకు తక్కువ, హోంగార్డుకు ఎక్కువ.

**పల్లె వెలుగు నంద్యాల.** వామ్మో హోంగార్డా మజాకా పోలీసుకు తక్కువ హోంగార్డుకు ఎక్కువ అన్నట్లుగా నంద్యాల జిల్లాలో ఒక హోంగార్డ్ పోలీస్ డ్రెస్సు కు దుర్వినియోగం చేస్తున్నాడు. పోలీస్ డ్రెస్ కు హోమ్ గార్డ్ కించపరుస్తూ అవమాన పరుస్తున్న విషయం ఆలస్యముగా నంద్యాల జిల్లాలో వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలో కాకి డ్రస్సు కు ఒక ప్రత్యేకత ఉన్నది. కాకి డ్రెస్ ప్రజలకు ధైర్యం, నమ్మకం, భరోసా ఇస్తుంది. ప్రజలకు ధైర్యం ఇచ్చే కాకి డ్రెస్సును,

హోంగార్డ్ తనకు కేటాయించిన డ్రెస్ వేసుకోకుండా పోలీసు డ్రెస్ పరువు తీస్తూ డ్రస్సును బజారుకీడ్చి హోంగార్డు పోలీసు డ్రస్సును తన ఒంటిపై వేసుకొని, తను ఒంటిమీద






## అంతర్జాతీయ స్థాయికి అరకు కాఫీ.. బ్రాండింగ్ బాధ్యతలు స్వీకరించిన టాటా

- గిరిజన అభివృద్ధి లక్ష్యంగా చంద్రబాబు సమక్షంలో 21
- సంస్థలతో ఒప్పందాలు
- ఏజెన్సీలో హోమ్‌స్టేల ఏర్పాటుకు
- ముందుకొచ్చిన ఓయో అమెరికాలో జీసీసీ
- ఉత్పత్తుల విక్రయానికి కీలక ఎంఓయూ
- రబ్బరు, కాఫీ సాగు
- విస్తరణకు ఐటీడీఏలతో బోర్డుల ఒప్పందం

2లో



ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీకి మరింత బ్రాండ్ ఇమేజ్ తీసుకురావడమే కాకుండా, ఆదివాసీల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాని

## ఢిల్లీలో భారీ వర్షాలు...
## గోడ కూలి 8 మంది మృతి

- ఢిల్లీలో కుండపోత వర్షం
- జైత్‌పూర్ ప్రాంతంలోని
- మురికివాడలో కూలిన గోడ
- ఇద్దరు చిన్నారులు సహా ఎనిమిది మంది మృతి
- భారీ వర్షాలతో స్తంభించిన జనజీవనం, ట్రాఫిక్ జామ్
- 130కి పైగా విమాన సర్వీసులు ఆలస్యం

2లో



దేశ రాజధాని ఢిల్లీలో కురుస్తున్న కుండపోత వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శనివారం ఉదయం ఆగ్నేయ ఢిల్లీలోని జైత్‌పూర్ ప్రాంతంలో ఓ గోడ కూలిపోవడంతో ఇద్దరు చిన్నారులు, మహిళలతో సహా ఎనిమిది మంది ప్రాణాలు

## రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు



2లో

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి



పాడేరుచీఫ్ బ్యూరో, ఆగస్టు 9:- పల్లె వెలుగు

- అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు
- ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం
- అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్
- టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి
- గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు 54 వేల ఇళ్లు నిర్మిస్తాం
- రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు
- రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు
- -అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

-మిగతా12లో

ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెంబర్ 3













## తెలంగాణలో ఎన్టీపీసీ రూ. 80 వేల కోట్ల
## ఫ్లోటింగ్ సోలార్ పెట్టుబడులు

2లో

విద్యుత్ ఉత్పత్తి రంగంలో దేశంలోనే అగ్రగామి అయిన ఎన్టీపీసీ.. తెలంగాణ రాష్ట్రం లో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో జరిగిన ఈ భేటీలో తమ భవిష్యత్ ప్రణాళికలను సింగ్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది.

# బయోటెక్నాలజీ రంగంలో అపార అవకాశాలు

**బయోటెక్నాలజీ రంగం భారత దేశాన్ని ఫ్యూచర్ రెడీ ఇండియాగా నిలుపుతుందని..**
**భారత్‌ను తీర్చిదిద్దడంలో విద్యార్థులే కీలకం: కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్**
**ఎన్ఐఏబీ శాస్త్రవేత్తల ఐదు విప్లవాత్మక సాంకేతిక పరిజ్ఞానాల ఆవిష్కరణ**
**దేశంలోనే మొట్టమొదటి 'జంతు మూలకణాల బయో బ్యాంక్' ప్రారంభం**

2లో



బయోటెక్నాలజీ రంగం భారత దేశాన్ని 'ఫ్యూచర్ రెడీ ఇండియా'గా నిలుపుతుందని.. నేటి యువతకు ఆ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. గచ్చిబౌలిలోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ (ఎన్ఐఏబీ) సంస్థ అభివృద్ధి చేసిన ఐదు

## మంత్రాలయంలో ఘనంగా సప్తరాత్రోత్సవాలు





గురు రాఘవేంద్ర నమో నమః అంటూ వేలాది మంది భక్తులు రాఘవేంద్రస్వామి సన్నిధిలో తరించారు. రాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్సవాల్లో రెండో రోజు శనివారం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. మూలరాములకు చేసిన

2లో

**రజత వాహనంపై ప్రహ్లాదరాయల విహారం**
**మూలరాములకు కనకాభిషేకం**
**టీటీడీ నుంచి రాఘవరాయుడికి పట్టువస్త్రాలు**

## రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు పట్టాల పంపిణీ ఎంతో సంతృప్తిని ఇచ్చింది: సీఎం చంద్రబాబు



**నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 633 మందికి పట్టాల పంపిణీ వర్చువల్‌గా పాల్గొన్న సీఎం చంద్రబాబు**
**మంత్రి నారాయణ విన్నపం మేరకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆన్ లైన్ లో హాజరు**

2029 నాటికి ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నిజం చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తామనే హామీని అమలుచేస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో పేదలు రెండు మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటే వాటిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. ఈ విషయం ఇప్పటికే ఎమ్మెల్యేలకు చెప్పామని... పలుచోట్ల వారు చొరవ తీసుకుని అర్హులకు పట్టాలు ఇప్పించడం అభినందనీయమని అన్నారు. నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 633 మందికి పట్టాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు వర్చువల్‌గా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారాయణ విన్నపం మేరకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో

2లో

# అంతర్జాతీయ స్థాయికి అరకు కాఫీ.. బ్రాండింగ్ బాధ్యతలు స్వీకరించిన టాటా

పురస్కరించుకుని పాడేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మొత్తం 21 ఒప్పందాలు జరిగాయి.

వీటిలో అత్యంత కీలకమైనది, ప్రముఖ కార్పొరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థతో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చేసుకున్న ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ఆర్గానిక్ అరకు కాఫీని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను టాటా స్వీకరించనుంది. ఇది అరకు కాఫీ ఖ్యాతిని కొత్త శిఖరాలకు చేర్చగలదని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు, కాఫీ సాగును ప్రోత్సహించేందుకు ఐటీసీ సంస్థ పాడేరు ఐటీడీఏతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే 4,010 హెక్టార్లలో కాఫీ సాగు చేస్తున్న ఐటీసీ, అదనంగా మరో 1,600 హెక్టార్లలో సాగును విస్తరించనుంది. గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించి, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థలు ఓయో హోమ్స్, హోమీ హట్స్ ముందుకొచ్చాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో హోమ్‌స్టేల అభివ ృద్ధి, నిర్వహణ కోసం ఈ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. దీని ద్వారా పర్యాటకులకు మెరుగైన వసతి సౌకర్యాలు లభించడంతో పాటు గిరిజనులకు ఆర్థికంగా లబ్ధి చేకూరనుంది. ఏపీ గిరిజనోత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌కు పరిచయం చేసే లక్ష్యంతో అమెరికాకు చెందిన హాతీ సర్వీసెస్ ఎల్ఎల్‌సీ సంస్థతో జీసీసీ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా అమెరికాలో జీసీసీ రిటైల్ కార్యకలాపాలు ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా గిరిజన ఉత్పత్తుల విక్రయానికి ట్రైఫెడ్‌తో కలిసి జీసీసీ రిటైల్ షోరూమ్‌లను ఏర్పాటు చేయనుంది. ఇవే కాకుండా రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర రబ్బరు బోర్డు, చింతపల్లిలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సబ్ కో సంస్థ, పసుపు ప్రాసెసింగ్ కోసం ఎక్విప్ సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాలన్నీ గిరిజనులకు జీవనోపాధి అవకాశాలు మెరుగుపరచడం, వారి ఉత్పత్తులకు సరైన ధర కల్పించడం, పర్యాటక రంగం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా జరిగాయి.

# ఢిల్లీలో భారీ వర్షాలు

కోల్పోయారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, జైత్‌పూర్‌లోని హరి నగర్ మురికివాడలో ఈ దురెటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి అక్కడి ఓ ఆలయం సమీపంలోని గోడ పూర్తిగా నానిపోయింది. ఉదయం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో గోడ కూలిపోవడంతో సమీపంలో నివసిస్తున్న వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. మ ృతులను ముట్టు అలీ (45), రబీబుల్ (30), షబీబుల్ (30), రుబీనా (25), డాలీ (25), హషిబుల్, రుఖ్సానా (6), హసీనా (7)గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యంలోనే వారు మ ృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పాత ఇనుము వ్యాపారులు నివసించే ఈ మురికివాడలో ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా ఉండేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు.

**స్తంభించిన జనజీవనం, విమానాలు ఆలస్యం** భారీ వర్షాల కారణంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో జనజీవనం పూర్తిగా స్తంభించింది. రాఖీ పండుగ రద్దీకి తోడు వర్షం కూడా తోడవడంతో పలు ప్రధాన రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మధుర రోడ్, కన్నాట్ ప్లేస్ సహా అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం ప్రభావం విమాన సర్వీసులపైనా పడింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించాల్సిన 130కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్‌రాడార్ డేటా వెల్లడించింది. ఇండిగో, స్పైస్‌జెట్, ఎయిర్ ఇండియా వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు సూచనలు జారీ చేశాయి. ప్రయాణానికి ముందు విమాన స్టేటస్ చెక్ చేసుకోవాలని, తగినంత సమయంతో విమానాశ్రయానికి చేరుకోవాలని ఎక్స్ వేదికగా కోరాయి. ఇదిలా ఉండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి రెయిన్ అలర్ట్ ప్రకటించింది.

ఉరుములు, మెరుపులతో కూడిన ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని సూచించింది.

# బయోటెక్నాలజీ రంగంలో అపార అవకాశాలు

కిట్‌లను శనివారం ఆయన జాతికి అంకితం చేశారు. దేశంలోనే తొలి జంతు మూలకణాల బయో బ్యాంకును ప్రారంభించారు. ఈ సందరరేగా ప్రసంగించిన ఆయన.. ఎన్ఐఏబీ ఆవిష్కరణలు రైతులకు మేలుచేస్తాయని ఆశిస్తున్నట్టు తెలిపారు. పశువుల ఉత్పాదకత మెరుగుపడడంతోపాటు రైతుల జీవనోపాధికి భరోసా కల్పించడంలోనూ ఇవి తోడ్పతుతాయని భావిస్తున్నట్టు చెప్పారు. అందుబాటు ధరల్లో ఉండే ఈ ఆవిష్కరణలు పశు వుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జునోటిక్ (జంతువుల నుంచి సంక్రమించే) వ్యాధులతో పోరాడేందుకు ఈ తరహా పరిశోధనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులను దేశ భవిష్యత్తుగా పేర్కొన్న ఆయన.. దేశాన్ని తీర్చిదిద్దడంలో వారిదే కీలకపాత్ర అని స్పష్టం చేశారు. అలాగే.. విద్యార్థులకు డిజిటల్ హెల్త్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. పొదుగు వాపు వ్యాధి బారిన పడుతున్న పశు వులను గుర్తించడం కోసం ప్రత్యేకంగా క్యాంప్‌లను చేయాలని రైతులు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో.. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని ఎన్ఐఏబీ డైరెక్టర్‌కు సూచించారు. కాగా.. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రత్యేకమైన సంస్థ ఎన్ఐఏబీ అని కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ సెక్రటరీ, బీఆర్ఐసీ డీజీ రాజేశ్ ఎస్ గోఖలే అన్నారు. తమ ఇన్‌స్టిట్యూట్ ప్రస్థానంలో తాజా ఆవిష్కరణలు కీలక మైలురాయిగా నిలుస్తాయని ఎన్ఐఏబీ డైరెక్టర్ తరు శర్మ అన్నారు.

**ఆ 5 ఆవిష్కరణలు..** పశువుల్లో కనిపించే పలు వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు, పాల నాణ్యత మెరుగుపరిచేందుకు, వాటికి ఏవైనా వ్యాధులు వచ్చినప్పుడు ఉపయోగించాల్సిన యాంటీ బయాటిక్‌లను గురించి తెలిపే కిట్‌లను ఎన్ఐఏబీ శాస్త్రజ్ఞులు శనివారం విడుదల చేశారు. వాటి పూర్తి వివరాలు..

**టీకా తీసుకోని పశువుల్ని గుర్తించే.. బ్రూ డివా** డాక్టర్ గిరీష్ రాధాక ృష?న్ బ ృందం ఎనిమిదేళ్ల పాటు కష్టపడి అభివ ృద్ధి చేసిన ఈ కిట్‌తో... బ్రూసెల్లోసిస్ వ్యాక్సిన్ తీసుకున్న పశువులు, తీసుకోని పశువులను వేరు చేయడం సాధ్యమవుతుంది. బ్రూసెల్లోసిస్ అనేది బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి. పశువుల నుంచి మనుషులకు సంక్రమించే బ్యాక్టీరియా ఇది. సాధారణంగా బ్రూసెల్లోసిస్ టీకాలను ఆరు-ఎనిమిది నెలల వయసున్న దూడలకు వేస్తారు. ఆ తరువాత వ్యాక్సిన్ వేసినా ఫలితాలు తక్కువగా ఉంటాయి. ఈ టీకా తీసుకున్న, తీసుకోని పశువులకు తదతనంతర కాలంలో పరీక్షిస్తే, రెండింటికీ పాజిటివ్ అనే పరీక్షలు చూపుతాయి. అలా కాకుండా ఈ పశువులను టీకా తీసుకున్న/తీసుకోని వాటిగా వేరు చేయాలంటే బ్రూ డివా కిట్ తోడ్పడుతుంది. ఒక్క రక్తపు చుక్క లేదంటే పాల చుక్క ద్వారా ఈ వ్యాక్సిన్ తీసుకున్న పశువులు, తీసుకోని పశువు ఏదో కనిపెట్టవచ్చు. ఖర్చు కేవలం 50 రూపాయలు!

**గోండి పరాన్నజీవిని గుర్తించే కిట్** రక్తం లేదంటే ప్లాస్మా, సీరమ్‌లో యాంటీ టోక్సోప్లాస్మా గోండి యాంటీబాడీసను కనుగొనేందుకు రూపొందించిన కిట్.. టోక్సో ర్యాపిడ్ యాంటీబాడీ డిటెక్షన్ కిట్ ఇది. పశువులతో పాటు మనుషులకు కూడా వ్యాపించే గోండి పరాన్నజీవి ఒక్కోసారి ప్రాణాంతకం కావొచ్చు. దీనివల్ల పశువులు, మనుషుల్లో గరస్రావం అయ్యే ప్రమాదం ఉంది. ప్రధానంగా పిల్లులు వాటి నుంచి ఇతర క్షీరదాలకు వ్యాప్తి చెందే అవకాశంఉంది. ఈ కిట్‌తో 10 నిమిషాల్లోనే ఫలితాలను పొందవచ్చు. ఈ కిట్‌ను డాక్టర్ అభిజీత్ దేశ్‌ముఖ్ బ ృందం తయారుచేసింది.


**జబ్బు పడ్డ పశువుకు ఏ మందు వేయాలో చెప్పే.. క్యూర్ చెక్** పశువులు జబ్బు పడినప్పుడు.. తొలుత ఒక యాంటీ బయాటిక్ వాడడం, తగ్గకపోతే మరో యాంటీ బయాటిక్ వాడటం వల్ల యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్ పెరిగే ప్రమాదం ఉంది. ఇండియాలో మనుషులకే కాదు పశువులకూ ఇది ఓ సమస్యగానే ఉందిప్పుడు. ఆ సమస్యకు పరిష్కారమే క్యూర్ చెక్ కిట్. ఈ కిట్‌తో కేవలం రెండు గంటలలో ఫలితాలను తెలుసుకుని, సరైన యాంటీ బయాటిక్ మందును పశువుకు అందించవచ్చు. పరీక్ష ఖరీదు 50 రూపాయల్లోపే ఉంటుంది. దీనిని కూడా పంకజ్ సుమన్, బ ృందమే రూపొందించింది.

**జపనీస్ ఎన్‌సెఫలైటిసను గుర్తించే.. ర్యాపిచెక్స్** డాక్టర్ సోను గాంధీ బ ృందం తయారుచేసిన ఈ కిట్ ద్వారా.. జపనీస్ ఎన్‌సెఫలైటిస వైరసను కనుగొనడం సాధ్యమవుతుంది. ఈ జపనీస్ ఎన్‌సెఫలైటిస వైరస్ పందుల నుంచి దోమల ద్వారా మనుషులకు వ్యాపించి, మెదడువాపు వ్యాధికి కారణమవుతుంది.

**పొదుగువాపు వ్యాధిని గుర్తించే.. అదర్ కేర్** పశువులలో పొదుగు వాపు వ్యాధి (మస్టైటిస)ని కనుగొనేందుకు ఉపయోగంచే కిట్. పశువులకు పొదుగు వాపు వ్యాధి వస్తే.. పాల రంగు మారడం, పాలు నిల్వ ఉండకపోవడం, చెడువాసన వంటి లక్షణాల ద్వారా రైతులు ఆ విషయాన్ని తెలుసుకుంటారు. అయితే ఆ స్థితికి వచ్చేసరికి పశువు పొదుగులో బ్యాక్టీరియా గణనీయంగా పెరిగిపోతుంది. దీనివల్ల పాల దిగుబడి తగ్గడంతో పాటుగా నాణ్యత కూడా గణనీయంగా తగ్గిపోతుంది. పశువుతో పాటుగా రైతుకూ నష్టం కలుగుతుంది. అలా కాకుండా.. పొదుగు వాపు వ్యాధిని ముందగానే గుర్తించే కిట్ అదర్ కేర్. కేవలం 20-50 రూపాయల ఖర్చుతో ఈ పరీక్షను రైతులే స్వయంగా చేసుకునే అవకాశం ఉంది. ఈ కిట్‌ను ఇప్పటికే పలు డెయిరీ ఫార్మ్‌లు పరీక్షించి సంత ృప్తిని వ్యక్తం చేశాయి. ఈ కిట్‌ను డాక్టర్ పంకజ్ సుమన్ బ ృందం ఐదేళ్ల పాటు కష్టపడి రూపొందించింది.

## అది దేవస్థానమా, శ్మశాన వాటికా

కరా?టకలోని ధర్మస్థల ట్రస్టుపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విరుచుకుపడ్డారు. తమ కార్యాలయ ఉద్యోగి కుమార్తె వివాహానికి హాజరైన నారాయణ శనివారం ఉదయం శ్రీవారి ఆలయ ప్రాంతాన్ని సందర్శించారు. ధర్మస్థలలో మిస్టరీ మరణాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మస్థల ట్రస్టు 60 నుంచి 70 ఏళ్లుగా ఓ కుటుంబం చేతిలోనే ఉందన్నారు. ఆ ట్రస్టుకు చైర్మన్‌గా ఉన్న వ్యక్తిని రాజ్యసభ సభ్యుడిగా కూడా బీజేపీ నామినేట్ చేసిందని పేర్కొన్నారు. అయితే 1980 నుంచి ఇప్పటివరకు దాదాపు 500 మంది అమ్మాయిలను రేప్ చేసి చంపేశారన్నారు. ఈ విషయాన్ని ఓ స్కావెంజర్ బయటపెట్టాడని, ప్రజలు ఆందోళన చేపట్టిన క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు సిట్ ఏర్పాటు చేసిందన్నారు. కాంపౌండ్ లోపల తవ్వే కొద్దీ పుర్రెలు, ఎముకలు బయటపడుతున్నాయని, అది శ్మశాన వాటికా లేదా పవిత్రమైన దేవస్థానమా అంటూ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఆర్టీఈ కోటా సీట్లకు అదనపు నోటిఫికేషన్

### మిగిలిన సీట్ల భర్తీకి 12 నుంచి దరఖాస్తులు

రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద, బలహీన వర్గాల పిల్లలకు విద్యాహక్కు చట్టం కింద కేటాయించిన 25 శాతం సీట్లలో ఈ ఏడాది కొన్ని సీట్లు మిగిలిపోయాయి. ఈ నేపథ్యంలో ఒకటో తరగతిలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ప్రభుత్వం శనివారం అదనపు నోటిఫికేషన్ జారీ చేసింది. అడ్మిషన్ల కోసం ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. దరఖాస్తులను పరిశీలించి 21న విద్యార్థుల అర్హతను నిర్ధారిస్తారు. 25న లాటరీ ద్వారా ఫలితాలను ప్రకటిస్తారు. 31న పాఠశాలల్లో అడ్మిషన్లను ఖరారు చేస్తారు. గతంలో జారీ చేసిన నోటిఫికేషన్‌కు కొనసాగింపుగా ఈ అదనపు నోటిఫికేషన్ జారీ చేసినట్టు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.



## రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు

**రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్**

**రాఖీ అంటే అనుబంధాల భావోద్వేగాలకు సంకేతమన్న డిప్యూటీ సీఎం**

**ఆడపడుచులకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ**

రాఖీ పండుగ సందరరేగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మధ్య అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర?మి అని ఆయన చెప్పారు. రాఖీ అంటే కేవలం ఒక దారం కాదని... అది మన మధ్య అనుబంధాలకు భావోద్వేగాల సంకేతమని పేర్కొన్నారు. మహిళలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తోందని పవన్ తెలిపారు. తల్లికి వందనం, దీపం-2 పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రజాజీవితంలో తాను వేసే అడుగుల్లో ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళల అభివ ృద్ధి కోసం ఆలోచిస్తుంటానని చెప్పారు.

## తెలంగాణలో ఎన్టీపీసీ రూ. 80 వేల కోట్ల ఫ్లోటింగ్ సోలార్ పెట్టుబడులు

ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ (నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్లు) ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ తరహా ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఎన్టీపీసీ స్పష్టం చేసింది. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను ఈ తరహా ప్రాజెక్ట్ లు అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎన్టీపీసీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

## రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు పట్టాల పంపిణీ ఎంతో సంత ృప్తిని ఇచ్చింది: సీఎం చంద్రబాబు

సీఎం పాల్గొన్నారు. ఈ సందరరేగా సీఎం మాట్లాడుతూ:... "రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేయడం ఎంతో సంత ృప్తిని ఇచ్చింది. ఈ రోజు భగత్ సింగ్ కాలనీలో పట్టాలు అందుకున్న 633 మందికి శుభాకాంక్షలు. ఎక్కడ ఏ అవకాశం ఉన్నా పేదలకు సాయం చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుంది. నెల్లూరులో చొరవ తీసుకుని అన్ని సాంకేతిక సమస్యలు పరిష్కరించి మహిళలకు పట్టాలిచ్చిన నారాయణకు అభినందనలు" అని అన్నారు. పేదలను ఆదుకునేందుకు సూపర్ సిక్స్ సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని... సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయని సీఎం అన్నారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని... ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీవభ, అన్నా క్యాంటీన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలతో పేదల జీవన ప్రమాణాలు పెంచుతున్నామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో ఆడబిడ్డలకు మరింత మేలు జరుగుతుందని తెలిపారు.

## మంత్రాలయంలో ఘనంగా సప్తరాత్రోత్సవాలు

కనకాభిషేకం భక్తులను తన్మయత్వంలో ముంచెత్తింది. ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు రజత గజ వాహనంపై దర్శనమిచ్చారు. అనంతరం ఉత్సవమూర్తిని ఊంజల సేవలో ఊగిస్తూ పీఠాధిపతి శాఖోత్సవం చేసి మహా మంగళహారతులు ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో మఠం ప్రాంగణం మార్మోగింది. బ ృందావనాన్ని బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. కాగా.. రాఘవేంద్రస్వామి ఉత్సవాల్లో భాగంగా టీటీడీ నుంచి అధికారికంగా జేఈవో (పేష్కర్) రామక ృష? తెచ్చిన పట్టువస్త్రాలు, ప్రసాదాన్ని ముఖద్వారం నుంచి ఏఏవో మాధవశెట్టి, మఠం అధికారులు స్వాగతం పలికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. శ్రీమఠంలో పీఠాధిపతి టీటీడీ పట్టువస్త్రాలను తలపై మోసుకుని వచ్చి బ ృందావనం ముందు ఉంచి హారతులు ఇచ్చారు. సాయంత్రం ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు తెప్పపై విహరించారు. మఠంలోని యోగీంద్ర కళా మండపంలో కరా?టక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కళాకారుల న ృత్య, సంగీత కచేరి ఆకట్టుకుంది.

## డాలర్ డ్రీమ్స్‌తోపాటు జీవన నైపుణ్యాలు అవసరం అమరావతి రైతుల విజయగాధ యువతకు స్ఫూర్తిదాయకం: జస్టిస్ ఎన్వీ రమణ

నేటి తరం యువతకు చదువు పూర్తికాగానే ఉద్యోగం సాధించి అమెరికా వెళ్లి డాలర్స్ సంపాదించాలనే ఆలోచనతోపాటు జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను సమర్థంగా ఎదుర్కొనే జీవన నైపుణ్యాలు, శ్రమించే తత్వం అవసరమని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ స్పష్టం చేశారు. గుంటూరు సమీపంలోని చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన పదవ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తమ హక్కుల కోసం ఐదేళ్లు పోరాడిన అమరావతి రైతుల విజయ గాథ యువతకు సూర్తి కావాలన్నారు. ఆత్మనూన్యత, అభద్రతాభావం, అశాంతి, నిర్వేదంలో తెలుగు సాహిత్యం చదివితే స్వాంతన కలుగుతుందని తెలిపారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.

## " వామ్మో " హోంగార్డ మజాకా



డ్రెస్సును ఆసరాగా చేసుకుని వ ృత్తిని దుర్వినియోగం చేస్తున్నట్లు పలువురు విమర్శించుకుంటున్నారు. నంద్యాల జిల్లాలో డ్యూటీ చేస్తున్న హోంగార్డ్, తన ఒంటిమీద హోంగార్డు డ్రెస్ వేసుకోకుండా ఏకముగా పోలీస్ డ్రెస్ వేసుకొని ఆ డ్రెస్సుకు మిల్ట్రీ మియా స్టిక్కర్ వేసుకుని తన అవసరాల నిమిత్తం డ్రెస్సును వినియోగించుకుంటున్నట్లు పలువురు నుండి విమర్శలు గుప్పుమంటున్నాయి. నంద్యాల జిల్లాలో హోంగార్డ్ పోలీస్ డ్రెస్ వేసుకొని విధులు నిర్వహిస్తున్న జిల్లా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ముక్కున వేలు వేసుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో డ్యూటీలు నిర్వహిస్తున్న హోంగార్డులు ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ప్రజలపై నోరు పారేసుకుంటూ ఇష్టానుసారముగా వ్యవహరిస్తున్నారని, పక్కనే పోలీస్ అధికారులు ఉన్న హోంగార్డులు దురుసుగా ప్రవర్తిస్తున్న దానిపై మందలించడం లేదని, పలువురు నుండి విమర్శలు వస్తున్నాయి. పోలీస్ డ్రెస్ వేసుకొని హోంగార్డ్ ఆటోలలో, బస్సులలో తన అవసరాల నిమిత్తం ప్రయాణాల కోసం పోలీసు డ్రెస్ వినియోగించుకుంటున్నట్లు హోంగార్డు నోటి ద్వారానే వినిపిస్తున్నాయని పలువురు ఆశ్చర్యపడుతున్నారు. జిల్లాలోనే హోంగార్డు పోలీస్ డ్రెస్ వేసుకొని విధులు నిర్వహిస్తున్నారు అంటే మండలాలలో హోంగార్డులు ఏ స్థాయిలో రెచ్చిపోతూ ఉంటారో దీన్ని బట్టి ప్రతి ఒక్కరికి ప్రజలకు తెలిసిపోతుంది అని పలువురు వాపోతున్నారు. ఏదేమైనా జిల్లా అధికారులు స్పందించి నంద్యాల జిల్లాలో ఒక హోంగార్డ్ డ్యూటీ నిర్వహించేటప్పుడు హోంగార్డ్ డ్రెస్ ను వేసుకోకుండా పోలీస్ డ్రస్సును దుర్వినియోగం చేస్తూ డ్రెస్సును కించపరుస్తున్న హోంగార్డుపై చర్యలు తీసుకోవాలని పలువురు వాపోతున్నారు. జిల్లా అధికారులు పోలీస్ డ్రెస్ వేసుకొని విధులు నిర్వహిస్తున్న హోంగార్డు పై చర్యలు తీసుకుంటారా ? మనవాడే కదా అంటూ సర్దుకు పోదామని సర్దుకుంటార ? వేచి చూద్దామని పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# పులివెందులకు కృష్ణమ్మకు నీళ్లు తెచ్చింది సీఎం చంద్రబాబు నాయుడే.



**రఫా రఫా రాజకీయ స్కూల్ ప్రిన్సిపాల్ బెంగళూరుకు మకాం.**
**పులివెందుల జడ్ పి టి సి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలుపు ఖాయం.**
**పులివెందుల టీడీపీ జడ్ పి టి సి అభ్యర్థి కోసం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికల ప్రచారం.**

పల్లె వెలుగు నంద్యాల.:ఉమ్మడి ప్రభుత్వం ఉన్నంతకాలం రాష్ట్రంలో వైసీపీ రౌడీ రాజకీయాలు ఇక సాగవని, క ృషా?నది నీరు పులివెందులకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని, రఫా^ేరఫా^ేరాజకీయ స్కూల్ ప్రిన్సిపాల్ జగన్ బెంగళూరుకు మకాం మార్చాడని, ఇక్కడి వైసీపీ తమ్ముళ్లు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, వైసీపీ ఎన్ని ఆరాచకాలు, దౌర్జన్యాలు చేసినా పులివెందుల జడ్ పి టి సి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలుపు ఖాయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ధీమా వ్యక్తం చేశారు. శనివారం కడప జిల్లా పులివెందుల జడ్ పి టి సి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలుపు కోసం ఆర్. తుమ్మలపల్లె గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రఫా^ేరఫా^ేరాజకీయాలు చేసే స్కూల్ పెట్టిన ప్రిన్సిపాల్ జగన్ మకాం బెంగుళూరుకు మార్చాడనీ, ఇక్కడ ఉన్న ఆయన అనుచరులు, వైసీపీ నాయకులకు దిక్కుతోచక ఏదేదో చేస్తున్నారన్నారు.దాడిలో గాయపడితే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ జగన్ మామ గంగిరెడ్డి ఆసుపత్రికి ఎందుకు వెళ్లారని,ఊరూరా సాక్షి లైవ్



వాహనాలు దింపారు ఎందుకనీ,వాళ్లను మేము ఏమైనా చేస్తే ఇష్యూ చేయాలనా అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి నిలదీశారు. టీడీపీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలలో పోటీ చేస్తోందని,పులివెందుల జడ్ పి టి సి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచి తీరుతుందనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధీమా వ్యక్తం చేశారు.2019 ఎన్నికప్పుడు సొంత చిన్నాన్ననే హత్య చేశారనీ,ఇలాంటి వాళ్ళు దౌర్జన్యాలు, దాడులు కాక ఇంకేం చేస్తారనీ ఆమె మండిపడ్డారు. ఈ ప్రచారంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, పులివెందుల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే ఒంటిమిట్ట అభివృద్ధి.



పల్లె వెలుగు నంద్యాల. ఒంటిమిట్ట పట్టణంలోని ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని, టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి అద్దులూరి ముద్దుక ృషా?రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు , కడప నగర మైనారిటీ నాయకులు అమీర్ బాబు, శాప్ ఛైర్మన్ రవినాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన అభివ ృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు కూలంకుశంగా వివరించడం జరిగింది. అలాగే టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి అద్దులూరి ముద్దుక ృషా?రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# ఆదివాసిల ప్రాంతంలో ప్రత్యేక దృష్టి సారించాలి.

**రాష్ట్ర ఎస్టీ మాజీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ .**
**ఇప్పటికీ అంధకారంలో ఆదివాసిల బ్రతుకులు.**
**కనీస అవసరాలు నోచుకోని ఆదివాసి గ్రామాలు.**
**కాకినాడలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు.**
**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**

పల్లె వెలుగు నంద్యాల. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసిల బ్రతుకులు అంధకారంలో ఉన్నాయని గిరిజన ప్రజా సమాఖ్య, విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. శనివారం కాకినాడ నగరంలోని స్థానిక శ్రీ చల్ల జగన్నాథ శాస్త్రి ఫంక్షన్ హాల్ లో గిరిజన ప్రజా సమాఖ్య, విద్యార్థి సమాఖ్య వారి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షుడు డాక్టర్ ఎల్ మధు కుమార్ అధ్యక్షతన ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసిల పోరాటయోధుడు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు విద్యార్థిని విద్యార్థులతో అనాదిగా వస్తున్న ఆదివాసి సాంప్రదాయ వివిధ సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిపిఎస్



వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి సభను ప్రారంభించారు. సభనుద్దేశించి వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసులకు ఇప్పటికీ ఆధార్ కార్డులు రేషన్ కార్డులు లేక ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో లక్షలాదిమంది ఆదివాసి బిడ్డలు ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా ఆదివాసిల సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తున్న నేటికీ కూడా ఆదివాసి గ్రామాలకి సరైన రోడ్డు సదుపాయం లేకపోవడం వల్ల అనారోగ్యం సంభవిస్తే నేటికీ కూడా గరవేతులను సైతం డోలిలా మీద తీసుకెళ్లే దుస్థితి ఇప్పటికీ కొనసాగుతోంది. ప్రతి ఏటా వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వల్ల అనారోగ్యాలకు గురై సరైన వైద్యం అందకపోవడం వలన వందలాదిమంది ఆదివాసులు మ ృతి చెందుతున్నారన్నారు. ఆదివాసి ప్రజల ప్రాణాలు అంటే ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. రేషన్ బియ్యం కోసం 15 కిలోమీటర్ల దూరం వెళ్లి కాలినడక ద్వారా తీసుకోవాల్సి వస్తుందని తెలిసిన ప్రభుత్వాలు ఏమాత్రం కనికరం చూపడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల సంక్షేమం కోసం ప్రతి ఏటా వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారే తప్ప అభివ ృద్ధికి ఆమడ దూరంలోనే ఆదివాసులు గ్రామాలు నేటికీ ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆదివాసిల బ్రతుకులు నేటికీ అరణ్యరోధనగానే ఉన్నాయి. ఏ అధికారి గానీ, పాలకులు కానీ అక్కడ నివసిస్తున్న ఆదివాసిల దగ్గర కెళ్ళి బాగోగుల గురించి వారి ఆరోగ్యం గురించి జీవిస్తున్న విధానంపై పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి తరపున మన రాష్ట్ర



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అరకులో ఎన్నికల బహిరంగ సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 3 ని పునరుద్ధరిస్తామని ఆదివాసీల చట్టాలను పునర్ ప్రతిష్ఠించి ఆదివాసిల హక్కులను ప్రయోజనాలను కాపాడుతానని చెప్పి అధికారంలో వచ్చిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఆదివాసి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోకపోవడం మోసం చేయడమేనన్నారు. ఆదివాసిలకి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రత్యేక చట్టాలు ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వాలు అమలు చేయడంలో ఘోర విఫలమయ్యాయి అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం అంటే పాలకులకి, ప్రభుత్వాలకు కేవలం ఆటపాట అనుకుంటున్నాయన్నారు. నిజమైన ఆదివాసి దినోత్సవం అంటే అంతరించిపోతున్న ఆదివాసీల సాంస్క ృతి సాంప్రదాయాలను ఆచార్య వ్యవహార జీవన విధానాలను వేష భాషలను పునరుద్ధరించడం, భావితరాలకు అందించడం అన్నారు. అంతేకాకుండా ఆదివాసుల సంక్షేమం, అభివ ృద్ధి విద్యా ఉపాధి రంగాలను మెరుగుపరచడమే నిజమైన ఆదివాసుల దినోత్సవం. ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఆదివాసిల ఆత్మగౌరవం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కె రాజు నాయక్ యువజన అధ్యక్షులు హనుమంతు నాయక్

1) డా.లంకెల మధుకుమార్ (ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు) 2) డా. మల్లి భాస్కర్ (ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఫౌండర్) 3)వరహాలు శుభాకాంక్షలు (సబ్ ప్లాన్ విద్యార్థి గిరిజన నాయకుడు) 4) కళ్యాణ్ (జి వి ఎస్ కాకినాడ జిల్లా అధ్యక్షులు) 5) సాయి ప్రవీణ్ (వి వి ఎస్ కాకినాడ జిల్లా కార్యదర్శి) గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు





## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు





దొర్నిపాడు ఆగస్టు 9 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గనియమితురాలైనకుమ్మిత వెంకటేశ్వరమ్మ. నూతనంగా ఉపాధి హామీ పథకంఫీల్డ్ అసిస్టెంట్ గబాధ్యతలు తీసుకున్న అత్తారు భాష. గ్రామ టీడీపీ నాయకులు చవ్వా శివారెడ్డి. పైడెల పవన్ కుమార్ రెడ్డి. నీటిసంఘ ప్రసిడెంట్ ఐరెడ్డి నాగ లింగేశ్వర రెడ్డి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ నాయుడుదంపతులను మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలియజేసి శాలువాలతో వారినిసన్మానించారు ఈ సందరరేగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియదంపతులు ,కుటుంబ సభ్యులు మా పై ఉన్న నమ్మకంతో అభిమానంతో మేము బలపరిచిన వ్యక్తులకు ఉన్నత పదవులు ఇవ్వడం ఆనందదాయకంగా ఉందన్నారు, వారికి మా గ్రామ టిడిపి పార్టీ తరఫున అభినందనలు తెలుపుతున్నామన్నారు, ఎమ్మెల్యే నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీకి విధేయులుగా ఉంటూ పని చేస్తామని వారు అన్నారు ,ఎమ్మెల్యే సహాయ సహకారంతో మా గ్రామ అభివ ృద్ధికి పార్టీ అభివ ృద్ధికిమా వంతు క ృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు అంకిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

# రతనాల సీమ కాబోతున్న రాయలసీమ

### టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్




ప్రొద్దుటూరు, ఆగస్టు 09 పల్లె వెలుగు తెలుగుదేశంతో ఆంధ్ర రాష్ట్రంలో అమలు కాబోతున్న విభజన హామీలు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రాయలసీమను రతనాలసీమగా మార్చే దిశగా ప్రయాణం చేస్తున్నందుకు టిఎన్టియుసి జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ సందరరేగా అప్పుడే తెలుగుదేశం పార్టీ హయాంలో అనంతపురంలో కియా పరిశ్రమ ఏర్పాటు అయితేనేమి కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఈరోజు స్టీల్ ప్లాంట్ ప్రాంతంలో ఐదు కోట్ల రూపాయలతో అభివ ృద్ధి పనులకు జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు త్వరలో కర్నూలు జిల్లాలో హైకోర్టు బెంచ్ ను కూడా ఏర్పాటు చేసే కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రివర్యులు చేయబోతున్నారు అంతేకాక పి 4 లో భాగంగా విజన్ 2047 తొ ఈ రాష్ట్రం ముందుకు తీసుకుపోతున్నారని ప్రతి తెలుగుదేశం కార్యకర్త నాయకులు గర్వంగా చెప్పుకుంటే కార్యక్రమం అని తెలుపుతున్నాము ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పిఎస్ 130 ఇంచార్జీ జహీర్ 33 వార్డ్ టీడీపీ అధ్యక్షుడు పాలగిరి దావూద్ పాల్గొన్నారు

# చీటింగ్ కేసు నమోదు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 9 : బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కడపలో గ్రామానికి వ్యక్తికి సంబంధించిన కారును లీతికిచ్చే విషయంపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ శనివారం తెలిపారు. హైదరాబాద్ కు చెందిన రాజు రెడ్డి అనే వ్యక్తికి కనుమ కాలుకు చెందిన రాజు మూడు నెలల క్రితం కారు లీజుకి ఇచ్చాడని, అయితే కారును లీజుకు తీసుకునే వ్యక్తి లీజు అమౌంట్ కట్టకుండా మరియు కారు ఇవ్వకుండా మోసం చేశాడని బాధితుడు ఫిర్యాదు చేశారని యేసయ్య తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కు చెందిన రాజు రెడ్డి అనే వ్యక్తిపై చీటింగ్ చేసిన నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు

# స్వచ్ఛంద సంస్థ మోసాలపై ఆగ్రహించిన దివ్యంగా నాయకులు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. స్వతంత్ర మోసాలపై దివ్యాంగులు శనివారం ఉదయం 11 గంటలకు దాదాపు 100 మంది దివ్యాంగులతో భారీ ర్యాలీతో రాయలసీమ వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు న్యాయవాది అన్నమయ్య , బాలసుబ్బయ్య మరియు డిజేబుల్ వెలేౌర్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డిపి మస్తాన్వలి మరియు వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు మరియదాసు మరియు దివ్యాంగుల హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు సుధాకర్ వారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు . అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు భారీ రాస్తారోకో నిర్వహించడం జరిగినది. అనంతరం టూ టౌన్ ఎస్ఐ సురేష్ మరియు ఏఎస్ఐ రామక ృష? వారి సిబ్బంది వచ్చి మీ సమస్య ఏమి వికలాంగుల నాయకులతో చర్చించడం జరిగిందని తెలిపారు. వికలాంగుల నాయకులు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందుగల పాములేటి యోగాశ్రమం కు ఎదురుగా ఉన్న జిల్లా వికలాంగుల పునర్వాస కేంద్రం నిర్వహిస్తున్నటువంటి సంస్థ ఎం ఎం రూరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న వ్యక్తి దాదాపుగా 16 నెలల నుండి అక్కడ పని చేస్తున్న దివ్యాంగులకు ఇప్పటివరకు 22 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన ఇప్పటివరకు అక్కడ పనిచేసే దివ్యాంగ ఉద్యోగస్తులకు ఒక్క రూపాయి కూడా జీతం ఇవ్వనందున ఈ సమస్యను నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి వికలాంగుల నాయకులను ఆశ్రయించడంతో



వికలాంగుల నాయకులు స్పందించి ఈ దినం దివ్యాంగుల నాయకులందరూ కలిసి భారీ ఎత్తున టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట భారీ రాస్తారోకో నిర్వహించడం జరిగినది. జరగడానికి గల కారణం గతంలో పనిచేసే సీఐ ఇస్మాయిల్ దివ్యాంగులు పోయి ఫిర్యాదు చేస్తే రేపు రా ఎల్లుండి రా పిలిపిస్తానని కాలయాపనం చేయడం వలన అదే విధంగా సిఐ ఒకరోజు పిలిపించగా సంస్థ అధినేత ఇస్మాయిల్ ను పిలిపించి సిఐ ఆధ్వర్యంలో ప్రస్తుతానికి రెండు నెలల జీతం ఇస్తాను, పది రోజుల తర్వాత మిగతా పదం 14 నెలల జీతం ఇస్తాను, అని చెప్పి వెళ్లిపోవడం జరిగిందని తెలిపారు. సంస్థ అధినేత గతంలో ఉన్నటువంటి సీఐ ఇద్దరూ కుమ్మక్కై వికలాంగులకు అన్యాయం చేయడం వలన వికలాంగులు ఆగ్రహం వ్యక్తం చేసి ఈ మహా ధర్నా నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల పునర్వాస కేంద్రం సిబ్బంది వి వెంకటేశ్వర్లు దివ్యాంగుడు ఎస్ దానం బాబు, దివ్యాంగుడు మోహన్ రెడ్డి, నాగరాజు, వికలాంగులు మరియు వికలాంగుల శ్రేయోభిలాషులు ఇన్ చంద్ర గౌడ్, గోపాల్, రమేష్, రాజు, జరిన, శివనాగమ్మ, రవి, తిరుపం, జైలాం తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

ఆదివారం 10-08 -2025

# రాయలసీమలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అవతరించడం అదృష్టం.

## ప్రపంచ వ్యాప్తంగా పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా భక్తులు ఉండడం రాయలసీమకే గర్వకారణం.
## - మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 09. పల్లె వెలుగు ):రాయలసీమలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా అవతరించడం అదృష్టమని, ప్రపంచ వ్యాప్తంగా పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా భక్తులు ఉండడం రాయలసీమకే గర్వకారణమని, రాయలసీమ ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలో భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు, రాఖీ పౌర?మి వేడుకలను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భగవాన్ సత్య సాయి బాబా మన రాయలసీమలో అవతరించడం మన అందరి అదృష్టం ఎందుకంటే భారతదేశాన్ని ఏనాడు దాటకుండానే ప్రపంచ దేశాలలో కూడా సత్యసాయి భక్తులు ఉన్నారంటే అది మనం గర్వించదగ్గ విషయమని, శ్రీ భగవాన్ సత్యసాయిబాబా పుట్టపర్తిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం, దేశంలోనే అత్యంత కరువు ప్రాంతంగా ఉన్న అనంతపురం జిల్లాకు నీటి ఎద్దడితో బాధపడుతున్నప్పుడు ప్రభుత్వం కూడా చేపట్టలేని విధంగా గొప్పగా ఆ జిల్లా దాహార్తిని తీర్చడం అది సత్యసాయి బాబాకే దక్కిందన్నారు. నంద్యాల యోగ సభ్యులు, పట్టణ ప్రజలు శ్రీ భగవాన్ పుట్టపర్తి సాయిబాబా వారి 100 సంవత్సరాల జయంతి సందర్భంగా 100 సేవా కార్యక్రమాలు, 100 భజనలు, 100 సత్సంగాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.రామకృష? విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష?రెడ్డి , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సత్యసాయి ధ్యానమండలి వ్యవస్థాపకులు బిక్షమయ్యగురూజీ లు మాట్లాడుతూ వంద రోజులు సేవా కార్యక్రమాలు చేపట్టడం అనేది సామాన్యమైన విషయం కాదన్నారు ఇది యోగా సభ్యులకి వీలవుతుంది కానీ ఇతరులు ఎవరు కూడా అన్ని రోజులు చేయలేరు అన్నారు, అటువంటి బాధ్యతాయుతమైన కార్యక్రమాన్ని నిస్వార్థంగా సమాజానికి సేవ చేయాలనే సత్ సంకల్పంతో సేవలు చేస్తున్న ఆయుష్ యోగా సేవాసమితి సభ్యులను, గురూజీని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్, నిర్వాహకులు ఆనందగురూజీ, కాంట్రాక్టర్లు సుబ్బారెడ్డి, మహేష్ నాయుడు, ఉపాధ్యాయులు వసుమతి, ఆంజనేయులు, ధనుంజయ వర్మ, వెంకటేశ్వర్లు, సులోచన, అపర? తదితరులు పాల్గొని పేద విద్యార్థులకు నాలుగు సైకిళ్ళు, నగదు సహాయం చేశారు.




# ఓంకార క్షేత్రానికి సభ్యుల నియామకానికి నోటిఫికేషన్

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 9: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ప్రముఖ క్షేత్రమైన ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి సంబంధించి సభ్యుల నియామకానికి గాను దేవాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులను జారీ చేశారు. పుణ్యక్షేత్రానికి సంబంధించి 11 మంది సభ్యులకు మించకుండా పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 27 వ తేదీ సాయంత్రం లోపల దేవదాయ శాఖ రైతు నగరం నంద్యాల వారికి పంపుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ఓంకార పుణ్యక్షేత్రానికి సభ్యుల నియామకం జరగనున్నది. గత వైయస్సార్ ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణం జరగకపోవడంతో భక్తులు అనేక విధాలుగా ఇబ్బందులు పడ్డారు. బండి ఆత్మకూరు నుండి ఓంకారం వరకు ఉన్న 14 కిలోమీటర్ల రోడ్డు వేసేందుకు రెండుసార్లు పిలిచినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఈ విషయంలో సంబంధిత నాయకులు కూడా ప్రత్యేకంగా దృష్టి సారించలేకపోయారు. ఈ ఏడాది జరిగిన శివరాత్రి ఉత్సవాలకు కూడా భక్తులు ప్రయాణం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు అన్న విషయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఓంకార పుణ్యక్షేతానికి విచ్చేసిన సందర్భంగా పలువురు భక్తులు గ్రామ పెద్దలు రోడ్డు దుస్థితి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ రోడ్డు మరమ్మతులకు నిధులు కేటాయించడం జరిగింది. దీంతో భక్తులు పుణ్యక్షేత్రానికి సందర్శించేందుకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా దైవదర్శనం చేసుకునే వీలు కలిగింది. ప్రస్తుతం కొత్త కమిటీ సభ్యుల నియామకంలో నైనా పుణ్యక్షేత్రంలో సరైన సౌకర్యాలు ఏర్పాడే అవకాశం ఉంటుందని భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులను నియామకంలో అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రత్యేకమైన దృష్టి సారించి సరియైన వ్యక్తులను సభ్యులుగా నియమించాలని ప్రజలు కోరుతూ ఉన్నారు.



# జిల్లా కార్యవర్గ సభ్యులను సన్మానించిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 9 ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ సౌత్ జోన్ మండలము నుండి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన భీమలింగప్ప (భీమా ఆర్ట్స్) మరియు పూల రఘు ఇరువురికి అమరావతి నగర్ 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ సన్మానించారు.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ సౌత్ జోన్ నుండి భీమన్న కి, రఘు అన్నకి జిల్లా కార్యవర్గములో స్థానం కల్పించిన మా ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే జిల్లా అధ్యక్షులు రామకృష? పరమహంస కూడా ధన్యవాదములు తెలిపారు.నూతనముగా కార్యవర్గములో స్థానము పొందిన మీరు ఇరువురు కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేసి ఎమ్మెల్యే పార్థసారథి మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.మీతోపాటు నడుస్తూ ఆదోని నియోజకవర్గములో పార్టీ అభివృద్ధికి కష్టపడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికిక అందరము కలిసి పనిచేసి ఎమ్మెల్యే పార్థన్నకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సౌత్ బిజెపి అధ్యక్షులు మహబూబ్ భాషా, శ్రీనివాసులు, రమేష్, ప్రదీప్, రాజేష్ మొదలైన వారు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ నాయకులు రమణారెడ్డి మృతి

### ఘన నివాళులు అర్పించిన డాక్టర్ జీ.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు ఆగస్టు 9 పల్లె వెలుగు నక్కలదిన్నె గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకుడు రమణారెడ్డి మరణించిన వార్త తెలుసు కొని వారి భౌతికయానికి నివాళులర్పించిన డా.జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు ప్రొద్దుటూరు మండల టీడీపీ కన్వీనర్ బాబుల్ రెడ్డి , కడప పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి , వెంగళయపల్లె గ్రామం మాజీ సర్పంచ్ పూడూరు శ్రీనివాసులురెడ్డి .. తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించినారు

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ

### హెల్పింగ్ హాండ్స్ యూత్ సొసైటీ



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు09 ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హెల్పింగ్ హాండ్స్ యూత్ సొసైటీ అధ్యక్షులు యం ప్రసన్నకుమార్ మరియు డాక్టర్ చరణ్ చేతుల మీదుగా రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.ఆశా వర్కర్లకు,సంస్థ సభ్యులకు రాఖీ పౌర?మి శుభాకాంక్షలు తెలియజేసి రాఖీ కట్టారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ యూత్ సొసైటీ అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాఖీ పౌర?మి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లులను తమ అక్కా చెల్లెమ్మలుగా భావించి రాఖీ కట్టడం జరిగిందని,వారికి సేవ చేసే భాగ్యం లభించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మనోహర్,ప్రధాన కార్యదర్శి పంపయ్య,కార్యనిర్వాహక సభ్యులు జి మణికుమార్,సోషల్ మీడియా అధ్యక్షుడు రాజా బాబు,రాజు,ఆశా వర్కర్లు జయానందకుమారి,మల్లేశ్వరి,పుష్ప, సంతోషమ్మ, వీరేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుడ్డా సహకారంతో స్మశాన సమస్యకు పరిష్కారం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 9: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి బీసీ ఎస్టీల స్మశాన వాటిక సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ య లగల రామచంద్రుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యను శ్రీశైలం శాసనసభ్యుడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. ఈ విషయంలో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో నెలకొన్న స్మశాన వాటికల సమస్యలకు సంబంధించి శాశ్వత పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. కొన్ని పత్రికలలో ( పల్లె వెలుగు కాదు) నా వివరణ లేకుండానే స్మశాన వాటిక సమస్యపై వార్తలు రాశారని వివరణ లేకుండా ఎలా ప్రచురిస్తారు అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కూడా గ్రామంలో బీసీ ఎస్టీ మైనార్టీల స్మశానవాటికలు లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్మశాన వాటిక లకు స్థలాలు కేటాయించాలని అప్పట్లోనే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు.

# లోక క్షేమం.. మహాలక్ష్మీయాగం..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం ఆర్ ఎస్ గాజులపల్లె గ్రామ సమీపంలోని మరకత లింగేశ్వర స్వామి నవగ్రహ దేవాలయాల సముదాయంలో శ్రావణమాసం పౌర?మిని పురస్కరించుకొని మహాలక్ష్మీయాగం పూజాకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయ వ్యవస్థాపకులు కనమర్లపూడి మస్తాన్ రావు, రాజేశ్వరీ దంపతుల ఆధ్వర్యంలో 57 హోమగుండాలల్లో యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పండితులు, అర్చకులు వేదోక్తంగా గణపతిపూజ, పుణ్యహవాచనం, శాంతిహోమంవంటి పలురకాల పూజలను చేయించారు.ముందుగా మరకత లింగేశ్వరస్వామివారికి విశేషంగా పంచామృతాభిషేకాలు, అలంకారాలు, అర్చనలు, మహామంగళ హారతుల కార్యక్రమాలను నిర్వహించారు. యాగం అనంతరం మహాపూరా?హుతిని చేశారు. భక్తులకు పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో హైదరాబాద్ కు చెందిన ఉప్పు శ్రీనివాస్, ఆశాదేవి, కర్నూలుకు చెందిన జగన్మోహన్, శిరీష దంపతులతోపాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# గాజులపల్లెలో ట్రాఫిక్ జామ్.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట వద్ద వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలిపివేసి వెళ్లడంతో ట్రాఫిక్ జామ్ అయింది.శనివారం రాత్రి ముఖ్య కూడలి అయినా నంద్యాల- గాజులపల్లె రహదారిలో వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడే కొంతసేపు ఆగిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రతినిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటారని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# దళితులపై వైసీపీ దాడులను ఆపండి

### సమతా సైనిక్ దళ్ రంగయ్య

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 9 ఎమ్మిగనూరు నియోజకవర్గం లో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పాత్రిక సమావేశం లో రంగయ్య మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామి సాక్షిగా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దళిత యువకున్ని నిరరేదించి విచక్షణ రహితంగా దాడి చేయడం చాలా దుర్మార్గం అని రంగయ్య ఖండించారు. ఇంకా వైసీపీ నాయకులు అధికారం లో ఉన్నాం అనే భ్రమ లో దాడులు చేస్తున్నారు అని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి కార్ల కింద సింగయ్య అనే దళితుడిని చంపేస్తే ఆ పార్టీ నాయకులు దాడులకు తెగబడుతున్నారు ఈ నరరూప రాక్షసులను అనగాద్రొక్కి ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.దళితులే నిన్ను గద్య దింపారాని మనసులో పెట్టుకుని దాడులకు ప్రోత్సహం ఇస్తున్నారా అని ప్రశ్నించారు. దళితుల జోలికి వస్తే గత ఎన్నికల లో రెండు సంఖ్యలకు పరిమితం చేశారు రాబోయే ఎన్నికలలో ఒక సంఖ్య కె ప్రజలు నిన్ను పరిమితం చేస్తారని హెచ్చరించారు. రాష్ట్రము లో సూపర్ సిక్స్ పథకాలతో సుభిక్షంగా ఉంది అని అది ఓర్వలేక ఓటమికి కారణం అయిన దళితుల పై దాడి కి యత్నిస్తున్నారని రంగయ్య తెలిపారు.గతం లో కోడికత్తి శ్రీను కేసులో పోరాటం చేసి మిమల్ని పరిగెత్తించింది సమతా సైనిక్ దళ్ సైనికులే అని గత మీ ప్రభుత్వం లో దళితులకు దాడులతో డోర్ డెలివరీ లతో చుక్కలు చూపించరని ఇప్పుడు కూడా దాడులు కొనసాగిస్తే మీ పార్టీ ఎమ్మెల్యే ల ఇళ్లను ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు.జగన్ రెడ్డి ఎక్కడ పరామర్శకి వెళ్లిన రాష్ట్ర నలుమూలల లో జనాల ను పోగుచేస్తున్నారు. ఆ జిల్లా లో మీ పార్టీ కి కార్యకర్తలు కూడా కరువైనరా అని ప్రశ్నించారు. వేలాదిగా తరలి రావడం కార్లకింద తొక్కించడం ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించారు.అందుకే జగన్ రెడ్డి పరామర్శలకు ర్యాలీ లకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దు అని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్ రాయలసీమ నాయకులు పరమేష్ జిల్లా నాయకులు రాముడు సీనియర్ నాయకులు నాగప్ప రాజోలుప్ప గోవిందుపాల్గొన్నారు.




# తహసిల్దార్ వండాడి గంగయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు ఆగస్టు 9 పల్లె వెలుగు ప్రొద్దుటూరు తహసిల్దార్ వండాడి గంగయ్య గారి కుమార్తె వివాహానికి హాజరు అయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన డా. జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు ప్రొద్దుటూరు మండల టీడీపీ కన్వీనర్ బాబుల్ రెడ్డి , షణ్ముఖ రెడ్డి, నవీన్ రెడ్డి, గౌస్, పట్నం మాబాష తదితరులు

# ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలి: రాష్ట్ర నేత జమ్మన్న



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 8 పల్లె వెలుగు ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును టిడిపి ఆదివాసి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జమ్మన్న కోరారు శనివారం సిరివెళ్ల పచ్చర్ల గ్రామం లో ఆదివాసుల దినోత్సవం వేడుకను నిర్వహించారు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన ఆదివాసులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు 2019 నుండి 2024 వరకు ఆదివాసులు అనేక ఇబ్బందులు పడ్డారని అందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధాన కారణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదివాసులకు మేలు చేసే సంఘాలతో పాటు అన్నింటిని రద్దు చేయడంతో ఆదివాసీలను అడుక్కునే పరిస్థితికి తెచ్చారని ఆరోపించారు. ఆదివాసులకు అన్యాయం చేయడం వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి నేత జగన్మోహన్ రెడ్డికి తమ 75 చూపించామని జమ్మన్న అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు లోకేష్ లు ఆదివాసులకు ప్రత్యేక వసతులు కల్పిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు దాదాపు 800 మంది ఆదివాసులకు అన్నదానం చేశారు.

# డెంగ్యూ నివారణ చర్యలు : సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి

**శిరివెళ్ళ: పల్లె వెలుగు**–శనివారం నాడు స్థానిక ఆసుపత్రి పరిధిలోని శిరివెళ్ళ – 3 సచివాలయం నందు డెంగ్యూ అనుమానిత కేసు నమోదు కావడం వలన డెంగ్యూ నివారణ చర్యలలో భాగంగా సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మరియు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి ఆరోగ్య సిబ్బందితో కలిసి లార్వా వ్యతిరేక అబేట్ మందులను మురికి కాలువల యందు స్ప్రే చేయించడం జరిగినది మరియు డెంగ్యూ అనుమానిత ఇంటికి చుట్టుపక్కల 50 ఇళ్లలో ఇంటి లోపల పైరుత్రం స్ప్రే చేయించడం జరిగింది. మరియు డెంగ్యూ వ్యాధి నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించడమైనది. మరియు కంటైనర్ సర్వే చేయించి నీటి నిల్వలను తీసివేయడమైనది. ఈ సందర్భంగా సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న జాగ్రత్తలతో డెంగ్యూ వ్యాధిని అదుపు చేయవచ్చని తెలిపారు. మరియు ఏడీస్ ఈజిప్ట్ దోమ కాటు వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని ఇతర ఏ విధంగానూ డెంగ్యూ వ్యాపించదని తెలిపారు. రోగగ్రస్తుని కుట్టిన దోమ ఆరోగ్యవంతున్ని కుడితే డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. డెంగ్యూ దోమల వల్ల వచ్చే అంటు వ్యాధి అని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత దోమలు రాకుండా మస్కిటో రిఫలెంట్ వినియోగించడం వేగంగా వైద్య సహాయం తీసుకోవడం డెంగ్యూ ప్రభావతం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. వర్షాకాలంలో నీటినిల్వలలో మస్కిటో బ్రీడింగ్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే దోమల ద్వారా అంటువ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు.

వ్యాధి నుండి సరైన అవగాహన కలిగి ఉండి దోమల పెరుగుదలను గుడ్డు లార్వా ప్యూపా దశలలో అరికట్టడం వలన ఏడిస్ దోమ కాటు నుండి రక్షణ పొంది డెంగ్యూ మరియు ఇతర దోమల వల్ల వచ్చే ప్రమాదకరమైన ప్రజారోగ్య సమస్య అయిన అంటువ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు ఫ్రైడే ఫ్రైడే పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగ్యూ అనుమానిత లక్షణాలు కనిపిస్తే ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకుని చికిత్స చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి



మలేరియా డెంగు ఆరోగ్య సహాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## మినీ గోకులం నిర్మాణాలకు దరఖాస్తులు ఆహ్వానం : ఇన్చార్జి -ఎంపిడిఒ- శ్రీనివాసుల శర్మ



**శిరివెళ్ళ : పల్లె వెలుగు**– మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల పాడి పరిశ్రమ ద్వారా జీవనాధారం కొనసాగిస్తున్న అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ పేర్కొన్నారు. 5 ఎకరాల లోపు తక్కువ ఉన్న రైతులు , బర్రెల ద్వారా జీవనోపాధి కొనసాగిస్తూ ఇంటి స్థలం కలిగి ఉన్న రైతులుకు ప్రభుత్వం మినీ గోకులం షెడ్ల నిర్మాణాలను మంజూరు చేసిందని అన్నారు. 2లక్షల రూపాయలు సబ్సిడీ కింద మినీ గోకులం లు నిర్మించుకోవడానికి దరఖాస్తులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఆసక్తి కలిగిన కలిగిన పాడి పరిశ్రమ రైతులు ఉపాధి హామీ పథకం ఆఫీస్ లో గాని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కానీ దరఖాస్తులు ఇవ్వ వచ్చునని తెలిపారు.పాడి పరిశ్రమ రైతులు. కోళ్లకు మరియు గొర్రెలకు కూడా ఇటువంటి గోకులం షెడ్డు నిర్మాణాలు చేపట్టుటకు అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ పేర్కొన్నారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమం కొరకు పోలీస్ వెలేఫర్ హాస్పిటల్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ.




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమం కొరకు నంద్యాల పట్టణ కేంద్రంలోని డి ఎస్ సి కార్యాలయం వద్ద గల ప్రత్యేక భవనంలో పోలీసు వెలేఫేర్ హాస్పిటల్ ను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ నేడు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వెలేఫేర్ హాస్పిటల్ పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తుందని చెప్పారు. ఈ ఆసుపత్రి సాధారణంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణతో పాటు బిపి ,షుగర్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం మరియు ప్రత్యేక వైద్య సేవలను కూడా అందిస్తాయని తెలిపారు. ఈ హాస్పిటల్ ద్వారా పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలను సులభంగా పొందగలుగుతారు, తద్వారా వారి ఆరోగ్య సంరక్షణకు భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద. జావళి ఆలోన్స్ ఐపీఎస్, స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ సి శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ సాయి శ్వేత ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిరావ్ దినోత్సవ వేడుకలు



**వెల్దండ ఆగస్టు 09 పల్లె వెలుగు దినపత్రిక** వెల్దండ మండల కేంద్రంలోని యువజన కాంగ్రెస్ 65వ ఆవిరావే దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ యువత రాజకీయాలలో కి వచ్చి ప్రజాసేవకు అంకితం కావాలని,రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిల గెలుపు కొరకు, మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తామని, కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, యువజన సంఘాల అనుబంధ సంస్థల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,%ఎం% రషీద్, కొయ్యల పుల్లయ్య, అంజయ్య, రమేష్, చంద్రశేఖ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దళపతి, బాణావతి శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేష్, కిష్టాలు,%ఎ% మహేష్, జంగిలి కొండలు ,రేవెల్లి రాజు, మారేపల్లి శ్రీను, రాణి, దాసరి మహేష్, సమీర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.




**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 9, పల్లె వెలుగు** రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిరీ?త నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర?యం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిరీ?త నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భీమారం ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో చెట్ల బహిరంగ వేలం.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 9 పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా భీమారం లోని ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో ని వివిధ రకాల చెట్లను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. నర్సరీ ని బలోపేతం చేయటానికి అవసరమైన చర్యలు తీస్కుంటున్నామని దీనిలో భాగంగా మామిడి, సపోటా చెట్ల ను ఒక మీటర్ ఎత్తులో నరికి మళ్ళీ అంట్లు కట్టనున్నామని తెలిపారు. మామిడి, సపోటా చెట్ల తో పాటు వెదురు, సరుగుడు, దుర్సినం, అశోక, తుమ్మ, ఆయిల్ పామ్, వేప, చింత, నేరేడు, ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని, వీటిని నరికి మొద్దులను తీస్కొని పోవటానికి ఆగష్టు 13 నాడు భీమారం ఉద్యాన నర్సరీ లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు, వ్యాపారస్తులు, వ్యక్తులు ఆగష్టు 13 వ తేదీన వెనక్కి తిరిగి చెల్లింపని రూ. 3,000/– దారావత్తు కట్టి వేలం లో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు భీమారం ఉద్యాన నర్సరీ సాంకేతిక అధికారి బి.రాజేంద్ర ప్రసాద్ ని (97033 33111) సంప్రదించగలరు.

## ఆదివాసి సంస్కృతిని భావితరాలకు అందిద్దాం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.





**మంచిదేనా బ్యూరో ఆగస్టు 9, పల్లె వెలుగు** ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఎంతో గొప్పతనం కలిగిన సంస్కృతిని కాపాడి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్, ఆదివాసి సంఘాల నాయకులకు గిరిజన సంప్రదాయ సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గిరిజనులకు విద్య, వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలు కల్పించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, గిరిజన యువత పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరిని అలరించాయి. శనివారం రోజున రాఖీ పౌర?మిని పురస్కరించుకొని బాలికలు జిల్లా కలెక్టర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసులు.



**పల్లె వెలుగు నంద్యాల.** గౌరవ కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ సూచనలతో ప్రతి శనివారం "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం" నిర్వహించబడింది.ఈ సందర్భంలో డీఎస్పీ ఆళ్లగడ్డ కే. ప్రమోద్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలోరేవనూరు ,చాగలమర్రి, రుద్రవరం,ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కొవెలకుంట్ల మొదలగు పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించడం జరిగింది. 1.ఆటో డ్రైవర్లకు పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయరాదు .2 ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలకి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలి.3డ్రైవర్ సీట్ కు ఇరుపక్కల ప్రయాణికులను కూర్చోబెట్టుకోరాదు.4.ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగాపూర్వకంగా మెలగాలని, 5.మహిళలు చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, 6 రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని పోలీసు అధికారులు అవగాహన కల్పించడం జరిగింది.



## ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా మన మీడియా సంస్థల చైర్మన్. కె.ఎండి.ఫరూక్.ఎన్నిక

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 9** ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు కు చెందిన మన మీడియా సంస్థల చైర్మన్ కె.ఎండి.ఫరూక్ ను రాష్ట్ర ఏపీజేఎఫ్ అధ్యక్ష కార్య దర్శులు చెవుల కృష? ఆంజనేయులు,మరేళ్ళ వంశీకృష? లు ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించారు. శనివారం విజయవాడలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ సమావేశ భవనంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్,రాష్ట్ర అధ్యక్షకారుదర్శులు ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఏపీజేఎఫ్ శాశ్వత అధ్యక్షుడుని రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నుకోవడం పట్ల ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.రామకృష? ప్రధానకార్యదర్శి ఎం.సాయికుమార్ నాయుడు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. అనంతరం కె.ఎండి.ఫరూక్ ను ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు సన్మానించారు.



# టీజీ ఎంసీ బృందం తనిఖీలు
# నకిలీ వైద్యుల గుడ్డి వైద్యం బట్టబయలు.

### వైద్యుడి వేషం వేసిన ఒకప్పటి కాంపౌండర్లు
### అర్హత లేకుండా గుడ్డిగా వైద్యం చేస్తున్న నకిలీ వైద్యుల పై వందల సంఖ్య లో మెడికల్ కౌన్సిల్ కి ఫిర్యాదులు.

మంచిర్యాల బ్యూరో ఆగస్టు 9, పల్లె వెలుగు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ చైర్మన్ ఆదేశాల మేరకు మంచిర్యాల్ జిల్లా లో టీజీ ఎంసీ బృందాలు నకిలీ వైద్యుల క్లినిక్ లపై తనిఖీలు 1నిర్వహిస్తున్నాయి. 1 అర్హత లేకుండా, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న నకిలీ వైద్యుల ప్రథమచికిత్స కేంద్రాలపై టీజీఎంసీ మెంబర్ డాక్టర్ శ్రీనివాస్ యగ్గన్న నేతృత్వం లో ని టీజీ ఎంసీ బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీ ల లో ప్రజలు విస్తుపోయే నిజాలు బయట పడ్డాయని, మెడికల్ కౌన్సిల్ మేంబర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....

గతంలో కాంపౌండర్‌గా పనిచేసిన అనుభవాన్ని ఆసరగా చేసుకుని కనీస వైద్య విద్యార్హతలు, లైసెన్స్ లేకుండా తమకు తామె వైద్యులమని చెప్పుకుంటూ అల్లోపతి మందులు, స్టెరాయిడ్లు, యాంటీబయోటిక్స్, పెయిన్ కిల్లర్ వంటి ఇంజెక్షన్ లు ప్రజలకు ఇస్తున్నట్లు పరిశీలనలో తేలింది.ఇలా హేతుబద్ధత లేకుండా గుడ్డిగా నకిలీ వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

**తనిఖీ చేసిన కేంద్రాలు:**

1.వెంకటేశ్వర క్లినిక్ : వేణుగోపాల్ అమ్మగార్లెస్ దగ్గర - రెండు పడకల తో దవాఖాన, హయ్యర్ యాంటీ బయోటిక్ ఇంజెక్షన్ లు,పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్ లు, మల్టీ విటమిన్ ఇంజెక్షన్ లు, గర్భనిరోధ ఇంజెక్షన్,ఐవీ సెట్ లు లభ్యం

2.ఆదర్శక్లినిక్ %--% నిర్వహణ: %వీ% నాగేశ్వరరావు -2 పడక ల తో రోగులకు యాంటీబయాటిక్ ఇంజెక్షన్ లు నెబ్యులైజేషన్ ఇస్తూ అర్హత లేకుండా అనుమతి లేకుండా అల్లోపతి దవాఖాన నిర్వహిస్తున్నారు. 3.జనత క్లినిక్ %--% నిర్వహణ: %వీణ% సలీం -2 పడకలతో రోగులకు యాంటీ బయోటిక్ ఇంజక్షన్ లు,నెబులైజేషన్ లు ఇస్తున్నట్లు గుర్తించారు. ఈ నకిలీ వైద్యుడు వివిధ రకాల సెలైన్ బాటిల్స్ నిల్వ ఉంచుకున్నాడు..

%చీఫుశీఖుశ్రీ వీవుఱషుశ్రీ ఞశీఎఱంంఱశీఅ% చట్టం ప్రకారం %వీడీపీ% వైద్య విద్యను పూర్తిచేసి మెడికల్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నవారికే అల్లోపతి వైద్య సేవలందించే అర్హత ఉంటుంది. లైసెన్స్ ఇవ్వడం జరుగుతుంది. అనధికారిక ట్రెనింగ్‌లు లేదా సంఘాల ద్వారా పొందిన రిజిస్ట్రేషన్లు చట్టబద్ధమైనవిగా పరిగణించబడవు.ఇలా లైసెన్స్ లేకుండా వైద్యం చేయడం చట్ట రీత్యా నేరం.

అర్హత లేకుండా అల్లోపతి వైద్యం చేస్తే %చీవీజ% చట్టం 34 , 54 ప్రకారం

1 సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా ?5 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం

ఉంటుంది.తనిఖీలో పాల్గొన్న వైద్యులు %ఎతీ% ఎగ్గన శ్రీనివాస్ %ు+వీజ ఎవఎవఎతీ%,ఇతికల్ కమిటీ మెంబెర్ %ఱతీ% సంతోష్ %ు+వీజ ఎఱ శీఞ్ ఎవఎవఎతీ ఐ=% ప్రవీణ్ కుమార్ %ఎ=ఱూా% మెంబెర్ తదితరులు పాల్గొన్నారు.

### ఐ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధికార ప్రతినిధిగా తీగల శ్రీనివాస్ రావు.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 09 పల్లె వెలుగు మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఉన్నత విద్యావేత్త, సామాజిక సేవకులు, బహుజన ఉద్యమ నాయకులు, మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డు గ్రహీత తీగల శ్రీనివాస్ రావు ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (%ు=ఞ%) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ నియామక పత్రాన్ని ఐ హెచ్ ఆర్ సి, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది, ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు , హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెం. 12లో గల రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆగస్ట్ 8న అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు మాట్లాడుతూ, "ఎస్సి, ఎస్ టి,బి సి, మైనారిటీలు, ఓసి లలో పేదల హక్కుల పరిరక్షణ కోసం, మానవ హక్కుల కోసం, డా. బి. ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల అమలు కోసం కృషి చేయాలి" అన్నారు.అనంతరం తీగల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, "నా పై నమ్మకంతో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన ఐ హెచ్ ఆర్ సి, అధ్యక్షులు డా. వి. ఎల్. రాజు కి ధన్యవాదాలు. మానవ హక్కుల పరిరక్షణ కోసం, డా. అంబేద్కర్ ఆలోచనలను విస్తృతంగా ప్రజల్లోకి చేర్చడానికి నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు.



# కేంద్ర సాయిధ బలగాల కవాతు (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) ర్యాలీ .

### శాంతియుత వాతావరణం , ప్రజలకు మేము ఉన్నామనే భరోసా కల్పించేదుకే ఈ ర్యాలీ.





కర్నూలు పల్లె వెలుగు ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు మేము ఉన్నామనే భరోసా కల్పించేందుకే వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కేంద్ర సాయిధ బలగాలు , కర్నూలు పట్టణ పోలీసులు కలిసి కవాతు నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ , కిడ్స్ వరల్డ్ , పూల బజారు, గాంధీ చౌక్ , మింజిన్ బజార్, కాంగ్రెస్ ఆఫీసు మీదుగా కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. స్నేహ పూర్వక వాతావరణం నెలకొల్పేందుకు, ప్రజలకు ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే తక్షణ సాయం అందిస్తామని, రానున్న వినాయకచవితి , స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ ర్యాలీ లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండెంట్ శ్రీ విజయ్ కుమార్ వర్మ, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పాపారావు కీర్తి, ఇన్ స్పెక్టర్లు బి. రాజు, భారతి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజ రావు, శేషయ్య , మన్సూరుద్దీన్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థికంగా, సామాజికంగా బలపడాలంటే విద్యతోనే సాధ్యం





### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు

భీమవరం చీఫ్ బ్యూరో ఆగస్టు 9 పల్లె వెలుగు ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భీమవరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పేదరికం నుండి బయటకు రావాలంటే ఒక్క విద్యతోనే సాధ్యమని అన్నారు. గిరిజనుల జీవన విధానమును నేను చాలా దగ్గర నుంచి చూడటం జరిగినదని అన్నారు. రంపచోడవరంలో పని చేసినపుడు గిరిజనులకు న్యాయమైన విద్య, వైద్యంతో పాటు వారికి జీవనోపాధి కల్పించేలా కృషి చేయడం జరిగిందన్నారు. మీరందరూ మెరుగైన విద్యనభ్యసించుటకు సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారని, మంచిగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. బ్రిటిష్ పాలనలో గిరిజనులపై చేసిన అరాచకాలను ఎదిరించి నాయకత్వం వహించిన కొమరం భీం ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులతో అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని మీరందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి.పుష్పరాణి, వసతి గృహం అధికారి డి.శ్రీనివాస్, సిబ్బంది జి.దుర్గారావు, బి. కమల కుమారి, శ్యామ్, శరత్, హాస్టల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..



# గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కర్నూలులో అరుదైన రెండు శస్త్రచికిత్సలు విజయవంతం

కర్నూలు పల్లె వెలుగు.. కర్నూలు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో , శస్త్రచికిత్స రెండవ విభాగం లో ఇటీవల రెండు అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. మొదటి కేసు %--% బేతంచర్లకు చెందిన సుమలత (25), గత 4 సంవత్సరాలుగా తరచూ రక్త వాంతులు, అధిక మాసిక రక్తస్రావం, ప్యాన్సైటోపెనియా కారణంగా పునరావృత రక్త మార్పిడి తీసుకుంటూ వచ్చారు. గతంలో ఈవిఎల్ బ్యాండింగ్ చేయించుకున్న ఈమెకు 15-07-2025 న ఆసుపత్రిలో చేర్పించారు. 24-07-2025 న స్ప్లీనెక్టమీ అనంతరం స్ప్లీనోరెనల్ షంట్ శస్త్రచికిత్స చేశారు. శస్త్రచికిత్స సమయంలో ప్లీహా (స్ప్లీన్) పరిమాణం 20x15 సెం.మీ., బరువు సుమారు 1.5 కిలోలుగా నమోదైంది. చేర్పు సమయంలో ఆమె ప్లేట్‌లెట్ సంఖ్య కేవలం 46,000 ఉండగా, శస్త్రచికిత్స అనంతరం అది 5 లక్షలకు పెరిగింది. ఆపరేషన్ తరువాత ఎలాంటి సమస్యలు రాకుండా 09-08-2025 న డిశ్చార్జ్ చేశారు.

రెండవ కేసు %--%గోనెగండ్ల కు చెందిన రంగస్వామి (53), మద్యపానం అలవాటు కలవారు, తరచూ కడుపునొప్పితో బాధపడుతూ, క్రానిక్ కేల్సిఫిక్ పాంక్రియాటైటిస్‌గా నిర్ధారణ అయింది. ఈయనను 26-06-2025 న ఆసుపత్రిలో చేర్పించారు. 29-06-2025 న లాటరల్ ప్యాంక్రియాటికో-జెజునోస్టమీ చేశారు. శస్త్రచికిత్సలో పాంక్రియాస్‌లో సుమారు 10 రాళ్లు, అతిపెద్దది 3x2 సెంటీమీటర్ల పరిమాణంలో ఉండటం వంటి అరుదైన అంశం గుర్తించారు. 05-07-2025 న శస్త్రచికిత్స అనంతర సమస్యలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు. ఈ శస్త్రచికిత్సలను ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ నాయక్ నిర్వహించారు. వీరికి తోడుగా ప్రొఫెసర్ డాక్టర్ జయరాం , అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సబీరా , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ ప్రశాంతి మరియు పీజీలు కూడా శస్త్రచికిత్స బృందంలో భాగమయ్యారు. అనస్థీషియా బృందంలో ప్రొఫెసర్ మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ విశాల , ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ , అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణిత , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంజీవ్ కుమార్ ఉన్నారు.ఈ సందర్భంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కర్నూల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , మరియు సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ పి. హరిచరణ్ శస్త్రచికిత్స బృందాన్ని అభినందించారు.



# సాయుధ దళ పోలీసులకు విద్యార్థినుల తిరంగా రాఖీలు



కర్నూలు పల్లె వెలుగు . యువజన సర్వీసుల శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా స్పెషల్ పోలీస్ 2 వ బెటాలియన్ సాయుధ దళ పోలీసులకు కృష్ణా? నగర్ బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థినులచే తిరంగా రాఖీలు కట్టించడం జరిగింది.ఈ సందర్భంగా డా!! కె.వేణు గోపాల్ మాట్లాడుతూ దేశ శాంతి భద్రతకు, సమగ్రతకు అహర్నిశలు పాటుపడుచున్న సైనికులు, సాయుధ దళ పోలీసుల సేవలు వెలకట్టలేనివని, వారి సేవలను అభినందించే ఉద్దేశం తో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా విద్యార్థినులచే తిరంగా రాఖీలు కట్టించడం జరుగుతున్నదని తెలిపారు.ఎ పి ఎస్ పి అసిస్టెంట్ కామాండెంట్ (డి యస్ పి ) మహబూబ్ బాషా మాట్లాడుతూ చిన్నారులు మా వద్దకు వచ్చి రాఖీలు కట్టి వారి దేశ భక్తిని చాటుకొనడం ఆనందదాయకం అని, ప్రతి పౌరుడు దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని మనకు స్వాతంత్రం సాధించిన మహనీయుల త్యాగాలను మరువరాదని తెలిపారు, దేశాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.దేశ సేవలో పాలు పంచుకుంటున్న పోలీసులకు సోదరులుగా భావించి రాఖీలు కట్టడం మా అదృష్టమని, ఈ అవకాశం కల్పించిన అధికారులకు, విద్యార్థినులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో కల్లూరు మండల విధాశాధికారి శ్రీనివాసులు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు మొదలగు వారు పాల్గొన్నారు.



# మా ఊరి రోడ్లు బాగు చేయండి

### నిధులు కాదు..విధులు ముఖ్యం నెట్టేకల్ గ్రామస్తులు లక్ష్మీ,జనార్ధన్ యాదవ్

ఆదోని ప్రతినిధి, ఆగస్టు 9, పల్లె వెలుగు . ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో సమస్యలు విలయతాండవం ఆడుతున్నాయని, గ్రామంలో ఎక్కడ కూడా రోడ్లు గాని డ్రైనేజీలు గాని శుభ్రంగా లేవని నెట్టేకాల్ గ్రామస్తులు గొల్ల లక్ష్మి, జనార్ధన్ యాదవ్ లు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత 6 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని, కనీసం గ్రామంలో రోడ్లు కూడా నిర్మించలేదని ఆయన పేర్కొన్నారు. కేవలం నిధులు కోసమే కాకుండా అధికారులు విధులు కూడా నిర్వహించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎందుకంటే గ్రామంలో ఎంత నిధులు వస్తున్నాయి ఎంత ఖర్చు చేస్తున్నారో వాటి వివరాలు ప్రతి నెల ప్రజలకు తెలిపాల్సిన అవసరం ఉన్నప్పటికీ అవేమీ పట్టనట్లు అధికారులు తూతూ మంత్రంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని ధ్వజమెత్తారు. చిన్నపాటి వర్షానికి గ్రామంలో చెరువులు తలపిస్తున్నాయని అధికారులు గ్రహించి గ్రామంలో కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. వర్షం వస్తే కాలువలు కబ్జాలు చేయడం వల్ల నీరు ఇళ్లల్లోకి వస్తున్నాయని దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి ఉంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం పాటు పడాల్సిన అవసరం అధికారులపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు.





# ఆళ్లగడ్డను అభివృద్ధి బాటలో నడిపించడమేమా లక్ష్యం

## -ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ చీఫ్ బ్యూరో ఆగష్టు9, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ను అభివృద్ధి బాట లో నడిపించడమే మా లక్ష్యం అని, ఆళ్లగడ్డ నియోజక వర్గం లోని అన్ని గ్రామాలతో పాటు పట్టణంలో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువలు పూర్తి చేసి ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఒక్కటి నెర వేరుస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ గెలిచిన సంవత్సర కాలంలోనే పంచాయతీరాజ్ ఎన్ ఆర్ ఇ జి ఎస్ ఫండ్స్ కింద 17 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందనారు. అలాగే పంచాయతీరాజ్ బి టి రోడ్ల కింద 18.9 కోట్ల రూపాయలు మంజూరు చేసి డెవలప్మెంట్ చేస్తున్నామని అన్నారు. ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు మండలానికి రెండు కోట్లు అదనంగా తీసుకొని వచ్చి 13 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క తండాకు రోడ్లు వేస్తున్నామని, ఆళ్లగడ్డ కు ఇంకా డెవలప్మెంట్ వర్కులు కావాలని, అందుకు గాను 39 కోట్ల రూపాయలు, 17 బి టి వర్కులకు ఎస్టిమేషన్ వేసి డిప్యూటీ సీఎం, సీఎంలతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే వాటన్నింటినీ పూర్తి చేస్తామని అన్నారు. ఆర్ అండ్ బి వర్కుల కింద ఆళ్లగడ్డ తాలూకాలో ఇప్పటికే 84 కోట్ల రూపాయలతో వర్కులు జరుగుతున్నాయని అన్నారు. ఆళ్లగడ్డ ను ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని, 15 వ ఫైనాన్స్ కింద 2 కోట్లు మంజూరు అయిందని ఆళ్లగడ్డ లో కొన్ని ప్రాంతాల్లో రోడ్ల సమస్యలున్న వాటన్నింటిని త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. అలాగే ఆళ్లగడ్డకు ఇండస్ట్రీలు తెప్పించి



ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డలో నిరుద్యోగుల సమస్యను నిర్మూలిస్తానన్నారు. అలాగే రైతులకు చివరిఆయకట్టు వరకు నీరు అందేవిధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## ఎమ్మెల్యే బుడ్డా సహకారంతో స్మశాన సమస్యకు పరిష్కారం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 9:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి బీసీ ఎస్టీల స్మశాన వాటిక సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ య లగల రామచంద్రుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యను శ్రీశైలం శాసనసభ్యుడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. ఈ విషయంలో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో నెలకొన్న స్మశాన వాటికల సమస్యలకు సంబంధించి శాశ్వత పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. కొన్ని పత్రికలలో ( నంది పత్రిక కాదు) నా వివరణ లేకుండానే స్మశాన వాటిక సమస్యపై వార్తలు రాశారని వివరణ లేకుండా ఎలా ప్రచురిస్తారు అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కూడా గ్రామంలో బీసీ ఎస్టీ మైనార్టీల స్మశానవాటికలు లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్మశాన వాటిక లకు స్థలాలు కేటాయించాలని అప్పట్లోనే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు.

## గోపన్‌పల్లి ఎన్‌జీఓ హౌసింగ్ సొసైటీ భూములపై స్టే



భాగ్యనగర్ తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి చెందిన భూమిగా పేర్కొంటున్న 17 ఎకరాలను నిషేధిత జాబితాలో నుంచి తొలగిస్తూ రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లి పరిధిలోని సర్వే 36 ఏఏ, 36ఈ లోని 17 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో తొలగించడంపై ఆ హౌసింగ్ సొసైటీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ భూములపై స్టేటస్ కో ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ నిషేధిత జాబితాలో నుంచి తొలగించడం చెల్లదని పేర్కొంది. వాదనలు విన్న జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం.. రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది.

## గాంధీజీ విగ్రహం వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం:చీఫ్ బ్యూరో ఆగస్టు 9 పల్లె వెలుగు** భవ్య భీమవరం కార్యక్రమంలో భాగంగా శనివారంగాంధీజీ విగ్రహం వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిలి. భీమవరం బాంబే స్వీట్స్ కూడలిలోని గాంధీజీ విగ్రహం వద్ద దాత బాంబే స్వీట్స్ యాజమాన్యం పోతూరి బాపిరాజు చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భరేగా గాంధీజీ విగ్రహం ప్రాంగణంలో లాన్, మొక్కలు ఏర్పాటు, వాటర్ ఫౌంటెన్, పెయింటింగ్, బ్యాక్ డ్రాప్ పనులపై ఆరా తీశారు. ఆగస్టు 15 నాటికి చేపట్టిన పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భరేలో బాంబే సీట్స్ యాజమాన్యం దాత పోతూరి బాపిరాజు, తదితరులు ఉన్నారు.

## మినీ గోకులం నిర్మాణాలకు దరఖాస్తులు ఆహ్వానం : ఎంపిడిఓ



**శిరివెళ్ల :-పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల పాడి పరిశ్రమ ద్వారా జీవనాధారం కొనసాగిస్తున్న అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ పేర్కొన్నారు.5 ఎకరాల లోపు తక్కువ ఉన్న రైతులు , బర్రెల ద్వారా జీవనోపాధి కొనసాగిస్తూ ఇంటి స్థలం కలిగి ఉన్న రైతులుకు ప్రభుత్వం మినీ గోకులం షెడ్ల నిర్మాణాలను మంజూరు చేసిందని అన్నారు.2లక్షల రూపాయలు సబ్సిడీ కింద మినీ గోకులం లు నిర్మించుకోవడానికి దరఖాస్తులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఆసక్తి కలిగిన కలిగిన పాడి పరిశ్రమ రైతులు ఉపాధి హామీ పథకం ఆఫీస్ లో గాని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కానీ దరఖాస్తులు ఇవ్వ వచ్చునని తెలిపారు.పాడి పరిశ్రమ రైతులు. కోళ్లకు మరియు గొర్రెలకు కూడా ఇటువంటి గోకులం షెడ్డు నిర్మాణాలు చేపట్టుటకు అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ పేర్కొన్నారు.

# దళితులపై వైసీపీ దాడులను ఆపండి

## జగన్ జగన్మోహన్ రెడ్డి దళితులను కార్ కింద తొక్కిస్తా ఉంటే అయన పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారు :- సమత సైనికదళ్ అధ్యక్షుడు రంగయ్య

**ఎమ్మిగనూరు ఆగస్టు 9 (పల్లె వెలుగు** ఎమ్మిగనూరు లో సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామి సాక్షిగా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దళిత యువకున్ని నిరరేదించి విచక్షణ రహితంగా దాడి చేయడం చాలా దుర్మార్గం అని ఖండించారు.వైసీపీ నాయకులు ఇంకా అధికారం లో ఉన్నాం అనే భ్రమ లో దాడులు చేస్తున్నారు అని తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి కార్ల కింద సింగయ్య అనే దళితుడిని చంపేస్తే ఆ పార్టీ నాయకులు దాడులకు తెగబడుతున్నారు అని అన్నారు.ఈ నరరూప రాక్షసులను అనగదొక్కి ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం న్ని డిమాండ్ చేశారు.దళితులే నిన్ను గద్య దింపారాని మనసులో పెట్టుకుని దాడులకు ప్రోత్సహం ఇస్తున్నారా అని ప్రశ్నించారు. దళితుల జోలికి వస్తే గత ఎన్నికల లో రెండు సంఖ్యలకు పరిమితం చేశారు రాబోయే ఎన్నికలలో ఒక సంఖ్య సీట్లకె ప్రజలు నిన్ను పరిమితం చేస్తారని హెచ్చరించారు.రాష్ట్రము లో సూపర్ సిక్స్ పథకాలతో సుభిక్షంగా ఉంది అని అది ఓర్వలేక ఓటమికి కారణం అయిన దళితుల పై దాడి కి యత్నిస్తున్నారని తెలిపారు. దళితులపై ఇలాగే దాడులు కొనసాగిస్తే మీ పార్టీ ఎమ్మెల్యే ల ఇళ్లను ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు.జగన్ రెడ్డి ఎక్కడ పరామర్శకి వెళ్లిన రాష్ట్ర నలుమూలల లో జనాల ను పోగుచేస్తున్నారు అని అన్నారు. ఆ జిల్లా లో మీ పార్టీ కి కార్యకర్తలు కూడా కరువైనరా అని




ప్రశ్నించారు.వేలాదిగా తరలి రావడం కార్లకింద తొక్కించడం ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు.అందుకే జగన్ రెడ్డి పరామర్శలకు ర్యాలీ లకు మీటింగ్లకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దు అని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్ రాయలసీమ నాయకులు పరమేష్, జిల్లా నాయకులు రాముడు,సీనియర్ నాయకులు నాగప్ప,రాజోలుప్ప,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో చోరీ కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్ట్. పట్టణ సీఐ యుగంధర్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 9పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని హుస్సేన్ రెడ్డి వీధిలో ఈనెల 2 న జరిగిన చోరీ కేసులో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ పట్టణ సి.ఐ యుగంధర్ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండల వ్యాపారం చేసుకుని జీవిస్తున్న సంజీవ రాయుడు అనే వ్యక్తి ఈనెల 2వ తేదీ శనివారం రాత్రి తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో పాటు చర్చిలో ప్రార్థన కోసం వెళ్లిన సమయంలో ముద్దాయిలు ఇంటి తాళాలు పగలగొట్టి రూ. 1,27,500 నగదు, మూడు తులాల బంగారు నగలను చోరీ చేసినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి టౌన్ ఎస్ఐ జయప్ప, పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేవలం వారం రోజుల లోపే కేసును చేదించినట్లు ఆయన తెలిపారు. ముద్దాయిలు సంతోష్ , విజయ భాస్కర్, నాగేంద్ర, వరలక్ష్మి అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ యుగంధర్ తెలిపారు. వారిని అరెస్టు చేసి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలు రిమాండ్కు పంపించినట్లు సీఐ యుగంధర్ వివరించారు. మీడియా సమావేశంలో ఎస్సై జయప్ప, సిబ్బంది పాల్గొన్నారు. చోరీ జరిగిన వారంలోపే కేసును ఛేదించిన సీఐ యుగంధర్, ఎస్సై జయప్ప, కానిస్టేబుల్ రఫీ, అక్బర్, హొంగార్డు శేఖర్ లను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ అభినందించారు.

# అన్న చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపమే రాఖీ పండుగ





## రాష్ట్ర రాజధానిలో ఘనంగా రాఖీ వేడుకలు నిర్వహించిన మంత్రి సీతక్క “సోదరి సీతక్క” కు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రముఖులు రాష్ట్ర మంత్రివర్యులు.

**హైదరాబాద్, ఆగస్టు 9, (పల్లె వెలుగు :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రాఖీ పండుగను రాష్ట్ర రాజధానిలో ఘనంగా జరిపారు. సోదర సోదరీమణుల అనుబంధాన్ని ప్రతిబింబించే ఈ పండుగ సందర్భరేగా, సీతక్క స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హైదరాబాదులో అందుబాటులో ఉన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, నేతల నివాసాలను సందర్శించారు. ప్రతి ఒక్కరి చేతికి రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు మంత్రి సీతక్క. నాయకులు తమ సొంత సోదరిగా భావించి సీతక్కను ఆప్యాయంగా ఆహ్వానించారు. రాఖీ కట్టించుకుంటూ “సోదరి సీతక్క” అంటూ ఆత్మీయంగా పలకరించి, ఆశీర్వాదాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సీతక్క రాకతో సీఎం, మంత్రుల నివాసాలు సోదర భావంతో నిండిపోగా, పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. ఈ సందర్భంగా సీతక్క “రాఖీ పండుగ మన మధ్య ఉన్న అనుబంధాలను మరింత బలపరుస్తుంది. ఇలాంటి సోదర భావం, పరస్పర గౌరవం ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు. ఉదయం తన నివాసమైన ప్రజాభవన్‌కు విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ కి మంత్రి సీతక్క రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తన నివాసం కి విచ్చేసిన నాయకులు, భద్రతా సిబ్బంది, వ్యక్తిగత సిబ్బందికి సీతక్క రాఖీలు కట్టి ఆశీర్వదించారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆమె ఆకాంక్షించారు.





## స్మశాన వాటిక స్థలం కోసం భూ సర్వే



**శిరివెళ్ల :పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల ఎస్సీ కాలనీ కి సంబంధించిన స్మశాన వాటిక స్థలం హద్దుల కోసం స్థానిక రెవెన్యూ మరియు సర్వే శాఖల సిబ్బంది భూ సర్వే చేశారు. తమ కాలనీకి చెందిన స్మశాన వాటిక ఆక్రమణకు గురి అయ్యిందని జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భరేగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం పలు సర్వే నెంబర్లను కొలతలు వేసి రిపోర్టును శిరివెళ్ల తాసిల్దార్ కు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు మేకల దస్తగిరి, హుసేని, బాలస్వామి, ఇతర నాయకులు సామాజిక వర్గ ప్రజలు పాల్గొన్నారు.


## రాఖీ పండుగ సందర్భంగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ కి పారిశుద్ధ్య కార్మికులు మరియు బీఆర్ఎస్ మహిళా నాయకులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు** రాఖీ పండుగ సందర్భంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ గారికి పారిశుద్ధ్య కార్మికులు మరియు బీఆర్ఎస్ మహిళా నాయకులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి, భాగ్యమ్మ, భారతీ, రత్నమాల, లక్ష్మి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు.



**గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు.**

**ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి.**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి.**

**జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై సెక్రటేరియట్ నుంచి**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్.**

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ఆగస్టు 9

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిరీ?త నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర?యం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కానారేన్స్ లో కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిరీ?త నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా ఘనంగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుంది....

**ములుగు నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు...**

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) ఆగస్టు 9

తోడబుట్టినఅన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్(రాఖీ పౌర?మి) పండుగ సందరరేగా బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జిల్లా నియోజకవర్గ ప్రజలందరికీ లిరక్షా బంధన్(రాఖీ పౌర?మి)లిశుభాకాంక్షలు తెలుపారు. ఆయన మాట్లాడుతూ కుటుంబ బంధాలు,రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని,మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందన్నారు. భారతీయ సంస్కృతికి ,జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్క ృతి మనదని తెలిపారు.అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెళ్లు ఆకాంక్షిస్తారని కాకులమర్రి లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు.

## ఆడపడుచులకు అభిమాన అన్న "చిలువేరు సమ్మన్న".

**రక్షాబంధన్ తో చిలువేరుకు మహిళల ఆశీర్వాదం.**



కేసముద్రం, ఆగస్ట్ 09(పల్లె వెలుగు అక్కా తమ్ముళ్ల, అన్నా చెల్లెల్ల మధ్య ఆత్మీయ బంధానికి చిహ్నంగా నిర్వహించుకునే పండుగ రక్షాబంధన్. తోడబుట్టిన సోదరీమణులు లేకున్నా అభిమానించే ప్రతి ఆడపడుచు సోదరిగా మేమున్నామంటూ ఆపదలో అందరికీ అండగా ఉంటున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మి గౌడ్ కు శనివారం రక్షాబంధన్ సందరరేగా మండలంలోని సుమారు 500 మంది మహిళలు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సోదరుడంటే తోడ బుట్టిన వాడే కానక్కర్లేదు..చెల్లెమ్మా.. నేనున్నానంటూ రక్షగా నిలిచే ప్రతి ఒక్కరూ సోదర సమానులేనని నిజమైన తోబుట్టువులు కూడా చూపని ప్రేమ ఆదరణను చూపారు. మహిళలు రాఖీలు కట్టి నీవు మాకు రక్షా మేము నీకు రక్షా అంటూ బాష్యం చెప్పారు. వారి ప్రేమ అనురాగాలకి మాటలు రాక చిలువేరు కన్నీటి పర్యంతమై తన జీవితాంతం వారికి రుణపడి ఉంటానని, అండగా నిలబడుతున్న ఆడబిడ్డల పాదాలకు ప్రణమిల్లి ఆశీర్వాద రక్షా ఇచ్చారు.



# తుతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం



**-అరకొర అధికారులతో సర్వసభ్య సమావేశం నిర్వహణ**

**-మండలస్థాయి అధికారుల స్థానంలో అసిస్టెంట్లు హాజరు**

**- సర్వసభ్య సమావేశంలో ఎప్పుడు ఆర్జీలు ఇచ్చిన పరిష్కారం కావంటు ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం**

కొత్తపల్లి - పల్లె వెలుగు - గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఇన్చార్జీ ఎంపీడీఓ అల్లంబాషా ఆధ్వర్యంలో ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అరకొర అధికారుల సమక్షంలో తుతూ మంత్రంగా జరిగింది. అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా సగాని సగం శాఖల అధికారులు ( ఆర్ డబ్ల్యూ ఎస్, వెటర్నరీ, విద్యుత్ శాఖ, మైనర్ ఇరిగేషన్, రోడ్లు బిల్డింగ్ల శాఖ, ఆటవీ,ఉద్యానశాఖ)ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. కాగా వచ్చిన అధికారులు వచ్చామా చదివామా వెల్లామా అన్న చందంగా వారి పిరిదిలోని పనులు, పథకాల గురించి వివరించి మమా అనిపించుకున్నారు. గతంలో లేవనెత్తిన సమస్యల గురించి గాని చేపట్టాల్సిన పనుల గురించిగాని ఎవ్వరు నోరు మెదపలేదు. ఇది ఇలా ఉండగా రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, అదే సమయంలో యూరియా కొరతను పూడ్చే నానో యూరియా వాడకంపై రైతులక అవగాహన కల్పించాలని, ఆత్మకూరు నుంచి గువ్వలకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, గువ్వలకుంట్ల నుంచి పాలెంచెరువు గూడెంకు రహదారి నిర్మాణం చేపట్టాలని ఎంపీటీసీ స్రవంతి సమస్యలను సభద ృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఎదురుపాడు గ్రామంలోని ఎంపీపీ యూపీ పాఠశాలకు విద్యార్థులు వెల్లేందుకు దారిలేదని సుమారు 100 మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పాఠశాలకు రహదారి సమస్యను



పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు సమావేశంలో అధికారులకు వినతి పత్రం అందిచారు. ఎన్ని సార్లు సమావేశంలో ఆర్జీలు పెట్టుకున్న ఆర్జీలను పరిష్కరించే దిశగా చర్యలు ఎవ్వరు తీసుకోవడం లేదని ప్రజాప్రతినిదులు వాపోయారు. కార్తీక, శ్రావన మాసలలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కొలను భారతి, సంగమేశ్వరాలయాలకు ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ అరుణ, డీప్యూటీ ఎంపీడీఓ సుబ్బారావు. ఎంఈఓ నాగరాజు, ఏపీఎం పుల్లయ్య, ఏపీఓ విమలమ్మ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ, వైద్యాధికారులు మహమ్మద్ బేగ్, జబీర్. జూబేదా, ఎంపీటీసీలు శివన్న, మూవీనాబేగం, రమిజాబీ, కో- ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, సర్పంచులు చందమాల శోభలత, బాలఎల్లయ్య, విజయ్కుమార్లు పాల్గొన్నారు.

## రైతు భీమాకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలి.

**మండల వ్యవసాయాధికారి వెంకన్న**



కేసముద్రం, ఆగస్ట్ 09(పల్లె వెలుగు : భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా 2025 జూన్ 05 వరకు పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తులు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తెలిపారు. రెవెన్యూ పట్టా కానీ, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా కానీ వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదని, రైతు భీమాలో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడ అవకాశం 2025 ఆగస్ట్ 12వ తేదీ వరకు మాత్రమే ఉందన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయసు గల రైతులు అర్హులని తెలిపారు. దీనికి రైతు బీమా అప్లికేషన్ ఫారం, రైతు పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డ్ ల ధ ృవ ప్రాంతాలతో సమీప క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ

**-హెల్పింగ్ హాండ్స్ యూత్ సొసైటీ**



ఎమ్మిగనూరు ఆగస్టు09,(పల్లె వెలుగు : పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హెల్పింగ్ హాండ్స్ యూత్ సొసైటీ అధ్యక్షులు యం ప్రసన్నకుమార్ మరియు డాక్టర్ చరణ్ చేతుల మీదుగా రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.ఆశా వర్కర్లకు,సంస్థ సభ్యులకు రాఖీ పౌర?మి శుభాకాంక్షలు తెలియజేసి రాఖీ కట్టారు.ఈ సందరరేగా హెల్పింగ్ హాండ్స్ యూత్ సొసైటీ అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాఖీ పౌర?మి సందరరేగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లులను తమ అక్కా చెల్లెమ్మలుగా భావించి రాఖీ కట్టడం జరిగిందని,వారికి సేవ చేసే భాగ్యం లభించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని ఈ సందరరేగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మనోహర్,ప్రధాన కార్యదర్శి పంపయ్య,కార్యనిర్వాహక సభ్యులు జి మణికుమార్,సోషల్ మీడియా అధ్యక్షుడు రాజా బాబు,రాజు,ఆశా వర్కర్లు జయానందకుమారి,మల్లేశ్వరి,పుష్ప, సంతోషమ్మ, వీరేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అపురూపమైన వేడుక రాఖీ పండుగ.



మల్కాజిగిరి పల్లె వెలుగు 09: సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే అపురూపమైన వేడుక రాఖీ పండుగ ఆప్యాయత, అనురాగాల నడుమ పండుగను మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ కి రాఖీ కట్టిన మల్కాజిరి బి బ్లాక్ అధ్యక్షురాలు ఆశ మౌలాలి డివిజన్ అధ్యక్షురాలు భాగ్యరాణి ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు పద్మ సోదరిమణి జాన్వి పల్లవి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



## అన్నా చెల్లెళ్ల అనుబంధానికి రాఖీ పండుగ





మల్కాజిగిరి పల్లె వెలుగు 09: రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లతోపాటు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని తన క్యాంపు కార్యాలయంలో కలిసి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మిగనూరులో ఆదివారం జరుగు హర్ ఘర్ తిరంగా ర్యాలీ విజయవంతం చేయాలి

**జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పరమహంస,**

**సీనియర్ నాయకులు పురుషోత్తం రెడ్డి**

ఎమ్మిగనూరు,ఆగస్టు 9,(పల్లె వెలుగు : భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ్ యాత్ర నిర్వహించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ బిజెపి కమిటీ ఈ ఈ సందరరేగా శనివారం ఎమ్మిగనూరులోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికికర్నూల్ జిల్లా అధ్యక్షులు రామక ృష? పరమహంస, బిజెపి సీనియర్ నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ పట్టణంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఆదివారం ఉదయం 10:00 గంటలకు ఘనంగా నిర్వహించబడుచున్నది.ఈ కార్యక్రమం మతాలకు,పార్టీలకు అతీతంగా ప్రభుత్వ అధికారులు, స్వఛరేద సేవా సంస్థలు, గవర్నమెంట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు, విద్యార్థులు విద్యావం తులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు,అలాగే ప్రతి భారతీయ పౌరుడు కూడా స్వఛరేదంగా పాల్గొని మన జాతీయ ఐక్యతను చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి,ముఖ్య నాయకులు అందరూ పాల్గొంటారు అని తెలిపారు. యాత్ర శివ సర్కిల్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు జరుగుతుంది అని పట్టణ ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.



# గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుందాం

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందరముగా కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసిన...ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి**

**గిరిజనులందరికీ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు**

**ఏటూరునాగారం మరియు ములుగు మండల కేంద్రాల్లో ఆదివాసీ దినోత్సవ సంబరాలు...**

**ఆధునీకరణకు ఇంకా దూరంగానే బ్రతుకుతున్న గిరిజనులు...**

**గిరిజన హక్కుల సంరక్షణకై ఐకమత్యంతో పోరాడుదాం..**

**ఆదివాసీల సమస్యలు పరిష్కరించడమే నా లక్ష్యం...**



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) ఆగస్టు 9**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందరమేుగా ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి గిరిజనులందరికీ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరమేుగా రేగ కళ్యాణి గారు మాట్లాడుతూ ఆదివాసులు అడవితల్లి ముద్దుబిడ్డలు, ఈ సమాజానికి మూలవారసులు, భారతదేశానికి అసలు వారసులు, నీతినిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అని, ప్రాచీన చరిత్రకు, సంస్క ృతికి, సాంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువ్షటద్దం ఈ ఆదివాసీలు అని అన్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో తమ మనుగడ కోసం, అస్థిత్వం కోసం అల్లాడిపోతూ సామ్రాజ్యవాద అభివ ృద్ధి నమూనాలో అంతం అవుతున్నారు గిరిజనులు అని అన్నారు. క్రీ.శ 1240 నుండి 1750 వరకు ఉన్న మధ్య కాలంలో స్వేఛగా, స్వతంత్రంగా విలసిల్లిన గోండ్వాన రాజ్యాలను ఏలిన ఆదివాసులు నేడు ఈ దోపిడీ నాగరిక సమాజం పరిణామక్రమంలో తమ మనుగడ, అస్థిత్వం, జీవన విధానం విధ్వంసమై పాలకుల చేత అణచివేయబడి, గిరిజనేతర నాగరిక సమాజం చేత దోపిడీకి గురవుతూ అంతరించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా వలసవాద దోపిడీకి వ్యతిరేకంగా, సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీలు నేడు ఈ ఆధునిక నాగరిక ప్రజాస్వామిక యుగంలో తమ జీవించే హక్కు కోసం పోరాడి అలసిసొలసి ఆవిరైపోతున్నారు అని అన్నారు. నేడు ప్రపంచంలో, దేశంలో, రాష్టంలో, జిల్లాల్లో ఎక్కడైనా సరే ఆదివాసీలు అస్థిత్వం అంచులో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. తరతరాలుగా అడవిలో కొండలలో జంతువులతో మమేకమై వాటితో అవినాభావ సంబంధం కలిగి సహజీవనం గడిపే ఆదివాసీలు దురరేమైన జీవితాలు గడుపుతున్న నేపథ్యంలో ఆదివాసులు సాంప్రదాయ పోరాటాలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ఆదివాసుల వారసత్వపు హక్కులు, అటవి వనరుల హక్కులకు సంబంధించిన తదితర సమస్యలపై1982 ఆగస్టు 9న జెనివాలో 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని నిర్వహించి ఇందులో 140 దేశాల ప్రతినిధులు పాల్గొని 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివ ృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది అని అన్నారు. ఇకనుండి ఆదివాసీలు ఐకమత్యంగా ఉండి ఆదివాసీల సమస్యలను పరిష్కరించుకోవాలి అని, ఆదివాసీ సంస్క ృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడానికి క ృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ గారితో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు మరియు ప్రజా సంఘాలు, ఆదివాసీ సంఘాలు అందరూ పాల్గొన్నారు.



## ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలి: రాష్ట్ర నేత జమ్మన్న



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 8 పల్లె వెలుగు** ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును టిడిపి ఆదివాసి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జమ్మన్న కోరారు శనివారం సిరివెళ్ల పచ్చర్ల గ్రామం లో ఆదివాసుల దినోత్సవం వేడుకను నిర్వహించారు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన ఆదివాసులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు 2019 నుండి 2024 వరకు ఆదివాసులు అనేక ఇబ్బందులు పడ్డారని అందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధాన కారణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదివాసులకు మేలు చేసే సంఘాలతో పాటు అన్నింటిని రద్దు చేయడంతో ఆదివాసీలను అడుక్కునే పరిస్థితికి తెచ్చారని ఆరోపించారు. ఆదివాసులకు అన్యాయం చేయడం వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి నేత జగన్మోహన్ రెడ్డికి తమ 75 చూపించామని జమ్మన్న అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు లోకేష్ లు ఆదివాసులకు ప్రత్యేక వసతులు కల్పిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు దాదాపు 800 మంది ఆదివాసులకు అన్నదానం చేశారు.




## తెలుగుదేశం పార్టీ నాయకులు రమణారెడ్డి మృతి

**ఘన నివాళులు అర్పించిన డాక్టర్ జీ.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి**



**ప్రొద్దటూరు ఆగస్టు 9 పల్లె వెలుగు** నక్కలదిన్నె గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకుడు రమణారెడ్డి మరణించిన వార్త తెలుసుకొని వారి భౌతికయానికి నివాళులర్పించిన డా.జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు ప్రొద్దుటూరు మండల టీడీపీ కన్వీనర్ బాబుల్ రెడ్డి , కడప పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి , వెంగళయపల్లె గ్రామం మాజీ సర్పంచ్ పూడూరు శ్రీనివాసులురెడ్డి .. తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన నివాళు లు అర్పించినారు

# కుంగిన బ్రిడ్జి ని పరిశీలంచిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల బృందం.

**ముందస్తు ప్రణాళిక లేకుండా బ్రిడ్జి పనులు ప్రారంభించడం ప్రధాన కారణం.**

**గుత్తేదారు,అధికారుల సమన్వయ లోపం,ప్రభుత్వం నిర్లక్ష్యం వలన కుంగిన బ్రిడ్జి.**

**జాతీయ రహదారి పైన కుంగిన బ్రిడ్జిని పట్టించుకోని ప్రభుత్వం.**



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) ఆగస్టు 9**
రెండు రోజుల క్రితం జాతీయ రహదారి(163) పైన జేడీ మల్లంపల్లి సమీపంలో కుంగిన బ్రిడ్జిని ఉదయం స్థానిక బారాస మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మరియు మండలానికి చెందిన పలువురు నాయకులతో కలిసి కుంగిన బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందరరేగా బ్రిడ్జిని పరిశీలించిన భారాస నాయకుల బ ృందం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను తెలుసుకొని బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందరరేగా బారాస నాయకులు మాట్లాడుతూ జాతీయ రహదారి పైన అనేక రోజులుగా కుంగిన బ్రిడ్జిని సరియైన సమయంలో ముందస్తు ప్రణాళిక లేకుండా వర్షాకాల సీజన్ సమీపించిన వేళ పనులు ప్రారంభించడంతో ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జి కి ప్రక్కన చుట్టుపక్కల ఉన్న మట్టి తడిసి మట్టి కొట్టుకపోవడంతో బ్రిడ్జి కొంగుబాటుకు ప్రధాన కారణమని వారు తెలిపారు అంతేకాకుండా ఎండాకాలం మరియు వాతావరణం మంచిగా ఉన్న సమయంలో బ్రిడ్జి పనులు ప్రారంభించకపోవడం కూడా కారణమని అన్నారు.జాతీయ రహదారి పైన అధిక లోడు తో ఇసుక లారీలు వెళుతుంటే బ్రిడ్జి బలహీనంగా ఉందని తెలిసి కూడా అధికారులు సకాలంలో తగు చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వం సైతం ఇసుక రవాణాతో వచ్చేటువంటి ఆదాయం పైనే ద ృష్టి పెట్టిందే తప్ప బ్రిడ్జి యొక్క నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేసిందని వారు మండిపడ్డారు.బ్రిడ్జి పై నుండి రోజువారీగా వందలాది వాహనాలు వెళ్తున్న అధికారులు ఎప్పటికప్పుడు బ్రిడ్జిని పరిశీలించలేదని అన్నారు. జాతీయ రహదారి పనులు జరుగుతుండగా, మరమ్మత్తులు సైతం చేస్తుండగా అనేక రకాలుగా ప్రయాణికులు అవస్థలు పడుతూ ఎలాగోలాగా ప్రయాణం చేసేవారు కానీ ఇప్పుడు వర్షాకాల సీజన్లో, పండగ వేళలో బ్రిడ్జి కుంగి ములుగు నుండి హనుమకొండ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు భూపాల్ నగర్,రామచంద్రాపూర్,శ్రీనగర్ మీదుగా వెళ్లడానికి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతు న్నారు. హనుమకొండ నుండి ములుగు వైపునకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, సుదూర ప్రాంతాలైన ఎటునాగారం మంగపేట వాజేడు వెంకటాపురం మరియు మణుగూరు వైపు వెళ్లే ఆర్టీసీ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత భారాస ప్రభుత్వ హయాంలో అనేక రోడ్లు నిర్మాణ పనులు,బ్రిడ్జి నిర్మాణ పనులు జరిగిన ఆర్టీసీ ప్రయాణికులకు జాతీయ రహదారి పైన వచ్చి పోయే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా పనులు జరిగేదని అన్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని ఆర్టీసీ ప్రయాణికుల ఇబ్బందులను ద ృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి గుత్తేదారితో సమన్వయ చేసుకొని పనులను మొదలుపెట్టి ప్రయాణికులకు రాకపోకులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన బ్రిడ్జి పనులు చేయాలని సూచించారు. అంతేకాకుండా స్వయంగా మంత్రి వర్యులు సీతక్క గారు ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు జిల్లాలో ఇలా జరగడం విశేషమని అన్నారు. మంత్రి సీతక్కకుంగిన బ్రిడ్జిని పరిశీలించి రాబోయే మహా జాతరైన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఇబ్బందులు కలగకుండా మేడారం జాతరకు వచ్చి భక్తుల యొక్క సౌకర్యార్థం ములుగు జిల్లాకు వచ్చేటువంటి వాహనాల, ప్రయాణికుల ఇబ్బందులను ద ృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ సందరరేగా భారాస నాయకులు డిమాండ్ చేశారు.లేనియెడల ప్రజల తరుపున నిలబడి ప్రజా సమస్యలపై,ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యల పైన నూతన బ్రిడ్జి నిర్మించే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చే విధంగా ప్రజల తరపున పోరాటం చేస్తుంది అని ఈ సందరరేగా ప్రభుత్వానికి బి ఆర్ ఎస్ నాయకులు తెలియజేశారు. కుంగిన బ్రిడ్జిని పరిశీలించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చందా కుమార్ మరియు నాయకులు చిట్టి రెడ్డి మల్లా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,హరినాథం, మనోహర్ స్వామి,చోటు,సురేష్, మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని నిరసన.



**కేసముద్రం, ఆగస్ట్ 09 పల్లె వెలుగు** తెలంగాణ లోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను జరిపి బిసి సామాజిక వర్గాలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ కీలక నిర?యం తీసుకున్న బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని కోరుతూ శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్లో ఎంసిపిఐ యు-ఏఐసిటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరరేగా ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం బిసి లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందని, బిల్లు ఆమోదించకుండా అనేక సాకులు చెబుతూ కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరడ వీరస్వామి, బోలకొండ సూరయ్య, మహేష్, తరుణ్, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణ చర్యలు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి



**శిరివెళ్ళ:** –శనివారం నాడు స్థానిక ఆసుపత్రి పరిధిలోని శిరివెళ్ళ – 3 సచివాలయం నందు డెంగ్యూ అనుమానిత కేసు నమోదు కావడం వలన డెంగ్యూ నివారణ చర్యలలో భాగంగా సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మరియు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి ఆరోగ్య సిబ్బందితో కలిసి లార్వా వ్యతిరేక అబేట్ మందులను మురికి కాలువల యందు స్ప్రే చేయించడం జరిగినది మరియు డెంగ్యూ అనుమానిత ఇంటికి చుట్టుపక్కల 50 ఇళ్లలో ఇంటి లోపల పైరుత్రం స్ప్రే చేయించడం జరిగింది. మరియు డెంగ్యూ వ్యాధి నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించడమైనది. మరియు కంటైనర్ సర్వే చేయించి నీటి నిల్వలను తీసివేయడమైనది.ఈ సందరరేగా సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న జాగ్రత్తలతో డెంగ్యూ వ్యాధిని అదుపు చేయవచ్చని తెలిపారు. మరియు ఏడీస్ ఈజిప్ట్ దోమ కాటు వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని ఇతర ఏ విధంగానూ డెంగ్యూ వ్యాపించదని తెలిపారు. రోగగ్రస్తుని కుట్టిన దోమ ఆరోగ్యవంతున్ని కుడితే డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. డెంగ్యూ దోమల వల్ల వచ్చే అంటు వ్యాధి అని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత దోమలు రాకుండా మస్కిటో రిఫలెంట్ వినియోగించడం వేగంగా వైద్య సహాయం తీసుకోవడం డెంగ్యూ ప్రభావతం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. వర్షాకాలంలో నీటినిల్వలలో మస్కిటో బ్రీడింగ్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే దోమల ద్వారా అంటువ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. వ్యాధి నుండి సరైన అవగాహన కలిగి ఉండి దోమల పెరుగుదలను గుడ్డు లార్వా ప్యూపా దశలలో అరికట్టడం వలన ఏడిస్ దోమ కాటు నుండి రక్షణ పొంది డెంగ్యూ మరియు ఇతర దోమల వల్ల వచ్చే ప్రమాదకరమైన ప్రజారోగ్య సమస్య అయిన అంటువ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ఫ్రైడే ఫ్రైడే పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగ్యూ అనుమానిత లక్షణాలు కనిపిస్తే ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకుని చికిత్స చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మలేరియా డెంగు ఆరోగ్య సహాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## మెదక్ జిల్లాలో దారుణం..

కన్న తండ్రి అయి ఉండి సభ్య సమాజం తలదించుకునే పని చేశాడు. 10 ఏళ్ల కన్న కుమార్తెపై ఆ తండ్రి ఆగమయ్య (35) పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఆ బాలిక బయటకు చెప్పుకో లేకపోయింది. అయితే ఆ బాలిక తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. దీంతో ఏం జరిగిందంటూ ఆ బాలికను కన్నతల్లి ఆరా తీసింది. కన్న తండ్రి తనపై జరిపిన అఘాయిత్యాన్ని కన్నతల్లికి ఆ బాలిక కన్నీటితో చెప్పింది. దాంతో ఆ కన్నతల్లి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ ఘటన మెదక్ జిల్లాలోని అల్లాదుర్గం మండలంలో చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో భర్త ఆగమయ్యపై అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేసింది. పోలీసులు వివిధ సెక్షన్ల కింద అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రక్షాబంధన్ అక్క తమ్ముని ప్రేమకు చిహ్నం



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు9 పల్లె వెలుగు**
భారతదేశం సాంప్రదాయాలకు ఆచారాలకు ప్రేమానురాగాలకు పుట్టినిల్లు అక్క తమ్ముళ్లు అన్నాచెల్లెళ్ల అనురాగానికి ఆప్యాయతకు నిదర్శనంగా రాఖీ పౌర?మి నాడు అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఉదయాన్నే లేచి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి అన్నా తమ్ముళ్లకు రాఖీ కట్టి తీయటి పదార్థాలు తినిపించి వారి చేతికి రాఖీ కట్టి ఆశీర్వాదాలు తీసుకోవడం ఆనవాయితీ గా మారింది. ఆళ్లగడ్డ పట్టణంలోని రక్షాబంధన్ సందరరేగా అక్క తమ్ముడు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తమ్ముడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి రాఖీ కట్టి తీయటి పదార్థం తినిపించి సోదరి ప్రేమను పంచారు.. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆశీర్వాదాలుఆమె సోదరుడు భూమా జగత్ రెడ్డి తీసుకున్నారు.



# కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం బిసి వ్యతిరేక విధానాలు విడనాడాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండు.

**కేసముద్రం, ఆగస్ట్ 09పల్లె వెలుగు :** సిపిఎం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం బిసి వ్యతిరేక విధానాలకు నిరసనగా శనివారం మహబూబాబాద్ పట్టణం తహశీల్దార్ కార్యాలయ కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అధ్యక్షతన నిరసన దీక్ష నిర్వహించారు. ఈ నిరసన దీక్షకు ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ విద్య, ఉద్యోగాలు, చట్టసభలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు సిపిఎం బీసీలందరిని ఏకం చేసి బలమైన ఉద్యమాన్ని నిర్మించి పోరాడుతామన్నారు. దేశంలో సకల రంగాలలో పనిచేస్తూ సంపద స ృష్టిస్తున్నది బహుజనులేనన్నారు. 1992 వరకు బీసీలకు రిజర్వేషన్ల కోటా లేదని, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రిజర్వేషన్లు ఫోగా అగ్రవరా?లే అధిక సంఖ్యలో, ఉద్యోగాలలో, చట్టసభలలో లబ్ధి పొందుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలు 42 శాతం రిజర్వేషన్లు అడగడంలో తప్పేమిటని ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయమా అని దుయ్యబట్టారు. వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో చట్టం చేయాలి. లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి పతనం తప్పదని హెచ్చరించారు. బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీసీల రిజర్వేషన్ల పట్ల బీజేపీ ఆడుతున్న నాటకాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వంతో రాజీ పడకుండా యుద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర?పు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్, సిపిఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్, వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు హేమా నాయక్, కుమ్మరి కుంట్ల నాగన్న, జిల్లా కమిటీ సభ్యులు బొమ్మన అశోక్, గొర్రెల మేకల పంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లమ్ అశోక్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు కార్యదర్శి గౌని వెంకన్న, యమగాని వెంకన్న, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, అధ్యక్షులు హరి నాయక్, బానోత్ వెంకన్న, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, డోర్నకల్ మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్, తొర్రూరు కార్యదర్శి యాకూబ్, కురవి కార్యదర్శి మనోహర్, కేసముద్రం కార్యదర్శి వెంకన్న, నెల్లికుదురు కార్యదర్శి సైదులు, పట్టణ ఏరియా కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్, తజ్జు లాలయ్య, పులుగుజ్జు వెంకన్న, మందుల మహేందర్, నక్క సైదులు, ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 9 పల్లె వెలుగు** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల అహోబిలం లో, ఆంధ్రప్రదేశ్ గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు డా గంగన్న ఆధ్వర్యంలో, ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు గంగన్న విద్యార్థులతో మమేకమై, ప్రభుత్వాలు మారినా, ఎన్నో చట్టాలు అమలు చేస్తున్న, సంక్షేమ పథకాలు అందిస్తున్న, ఆదివాసి గిరిజనుల జీవన విధానంలో మార్పు రాలేదని, అడవి లో జీవిస్తున్న వారికి అటవీ భూమి హక్కులు కల్పించడం లేదని భూస్వాములు మరియు పెత్తందారుల చేతుల్లో బతుకులు నాశనం అవుతున్నాయని రిజర్వేషన్ 6% శాతం నుండి 10% పెంచాలి డిమాండ్ చేస్తున్నామన్నారు. అహోబిలం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఐటి ఇడుపులపాయ ప్రొఫెసర్ డా.రవి కుమార్ మరియు అధ్యాపకులు వెంకటేష్,పి డి.చంద్ర, భాస్కర్ , డిగ్రీ విద్యార్థులు మధన్, కిషోర్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంకు రాఖీలు కట్టిన ప్రశాంతి రెడ్డి పీతల



**అమరావతి చీఫ్ బ్యూరో ఆగస్టు 9పల్లె వెలుగు** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, టీడీపీ అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు ఆచంట సునీత, బ్రహ్మకుమారీలు సీఎంకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారికి ధన్యవాదాలు తెలిపి రాఖీ పౌర?మి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఉదయం పాడేరు పర్యటనలో ఓ ఆదివాసీ మహిళ రాఖీ కట్టారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వంజంగి గ్రామానికి ముఖ్యమంత్రి వెళ్లారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య అనే వ్యక్తి ఇంటికి సీఎం వెళ్లారు. తమ ఇంటికి వచ్చిన చంద్రన్నకు రాఖీ కడతానని సీఎం చేతికి ఈశ్వరయ్య భార్య కొండమ్మ రాఖీ కట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కొండమ్మకు సీఎం రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

## మండపం పల్లి నందు వైఎస్ఆర్సిపి జోరుగా జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారం.



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ఆగస్టు 9** మండలంలోని మంటపంపల్లి గ్రామపంచాయతీ నందు వైసీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటింటికి కరపత్రాలు అందజేసి, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో వైసీపీ అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి ని గెలిపించాలని ఓటర్లను వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, అంజద్ భాష, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, రాజంపేట నియోజకవర్గ నాయకులు మేడ మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, శివ నారాయణ, ఓబుల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శివయ్య, లక్ష్మీ రెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, నందకిషోర్ రెడ్డి, మల్ రెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి,క ృషా?రెడ్డి స్థానిక వైసిపి నాయకులు, ఒంటిమిట్ట మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## యూరియా కొరతతో రైతులు అల్లాడుతున్నారు?

యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, మండలానికి యూరియా కేటాయింపులో పక్షపాత ధోరణి దారుణమని పలు వురు సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన శనివారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సంద రరేగా పిల్లలవలస, తుంగపేట సర్పంచ్లు బుడుమూరు పోలినాయుడు, వేణుగోపాలరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఏ మండలానికి రాని ఎరువులు, యూరియా కొరత పొందూరు మండలానికే ఎందుకు వచ్చిందని, దీనికి మంత్రి అచ్చె న్నాయు డు, వ్యవసాయాధికారులే కారణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికీ మండ లంలో కొన్ని గ్రామాలకు యూరియా కేటాయించలేదన్నారు. కొన్ని నియోజక వర్గాలకు మండల లోడ్ల ఎరువులు కేటా యించిన అధికారులు పొందూరుకు చాలీ చాలని కేటాయింపులు ఎందుకు చేశారని ఏవో శ్రీనివాసరావును ప్రశ్నించారు. ఎరువుల కొరతపై ప్రశ్ని స్తున్న రైతులకు మేం ఏం సమాధానం చెబుతామని టీడీపీ సర్పంచ్లు, ఎంపీటీసీలు మండిపడ్డారు. మండలంలో ఎరువు ల కొరత స ృష్టించడంపై జిల్లా యంత్రాంగంపై రాష్ట్ర ప్రభు త్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఎరువుల పంపిణీపై నిర్లక్ష్యం ప్రద ర్శించిన సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లపై ఏం చర్య లు తీసుకున్నారని ఏవోను ప్రశ్నించారు. సమావేశంలో తహ సీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో మన్మ?థరావు, పలువురు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. పీఏసీఎస్ చైర్మన్గా నియమితులైన మండల ప్రత్యేక ఆహ్వానితుడు వందాన మురళిని అధికారులు, మండల పరిషత్ సభ్యులు సత్కరించారు.

# అసలు నిందితులు చిక్కట్లే!

### - పోలీసులకు పట్టుబడుతుంది కేవలం గంజాయి రవాణాదారులే
### - వ్యాపారులు, బ్రోకర్లు, సాగుదారులు దొరకట్లే
### - నిరంతరం నిఘాతోనే రవాణాకు అడ్డుకట్ట

- ఈ ఏడాది మే 15న సుజిత్ సూర్జియా అనే వ్యక్తి గంజాయి ప్యాకెట్లతో పోలీసులకు పట్టుబడ్డాడు. సుజిత్ గుణుపూర్-బరంపురం బస్సు డ్రైవరుగా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసై కుటుంబాన్ని పెంచడానికి ఆదాయం సరిపడకపోవడంతో గంజాయి స్మగ్లరుగా అవతారం ఎత్తాడు. ఈ క్రమంలో పర్లాకిమిడి (ఒడిశా)కు చెందిన పుస్కో పొరిచా అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. 14 కిలోల గంజాయి ప్యాకెట్లను మహారాష్ట్ర పూణేలో ఉన్న జ్యోతి చవాన్ అనే వ్యక్తికి అప్పగిస్తే రూ.20వేలు ఇస్తానని సుజిత్కు పుస్కో పొరిచా చెప్పాడు. దీంతో గంజాయి బ్యాగును పలాస రైల్వే స్టేషన్కు తరలిస్తుండగా సుజిత్ పోలీసులకు పట్టుబడి జైలు జీవితాన్ని అనుభవిస్తున్నాడు. ఈయన కేవలం రవాణాదారుడు మాత్రమే. అసలు నిందితులు మాత్రం పట్టుబడలేదు. - గత నెల 15న కాశీబుగ్గ పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు మహిళలతో సహా మొత్తం నలుగురు గ్యాంగ్ పోలీసులకు పట్టుబడింది. 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని జైలుకు పంపించారు పోలీసులు. వీరంతా కేవలం కిలోకు రూ.5వేలకు ఒప్పందం కుదుర్చుకొని గంజాయిని రవాణా చేస్తున్నవారే. బిహార్ రాష్ట్రానికి చెందిన వీరంతా ఒడిశాలోని గంజాయి తయారీదారుల నుంచి సరుకును కొనుగోలు చేసి, దాన్ని బ్రోకర్లకు అప్పగించే ప్రయత్నంలో పట్టుబడ్డారు. - పలాస, టెక్కలి సబ్డివిజన్ పోలీసుశాఖ పరిధిలో గత మూడు నెలల్లో పదుల సంఖ్యలో గంజాయి కేసులు నమోదయ్యాయి. టన్నుకు పైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి ఇప్పటి వరకూ 50 మంది వరకూ నిందితులను అరెస్టు చేశారు. నిరంతరం నిఘాతోనే ఇది సాధ్యమైందని పోలీసులు చెబుతున్నారు. అయితే, కేవలం గంజాయి రవాణాదారులను మాత్రమే పోలీసులు పట్టుకొని జైలుకు పంపిస్తున్నారు తప్ప దీనికి మూలకారకులను ఇప్పటి వరకూ ఒక్కరిని కూడా అరెస్టు చేయకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీన్ని ఛేదిస్తే మొత్తం గంజాయి రవాణాకు చెక్ పెట్టవచ్చని సాక్ష్యాత్తు పోలీసు అధికారులే చెబుతుండడం విశేషం. జిల్లాలోని ఇచ్ఛాపురం, కంచిలి, మందస, పలాస, టెక్కలి, పాతపట్నం పోలీసు స్టేషన్ల పరిధిలో గత మూడు నెలల్లో పదుల సంఖ్యలో గంజాయి రవాణాదారులను పోలీసులు అరెస్టు చేశారు. వీరంతా ఒడిశా, బిహార్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన వారే. వీరంతా ఒడిశాలోని రాయఘడ బ్లాక్, మోహనసమితి, ఆర్ ఉదయగిరి ప్రాంతాల్లో విస్త ృతంగా పండించే గంజాయిని వివిధ మార్గాల ద్వారా రవాణా చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో కిలో రూ.5వేలుకు కొనుగోలు చేసి నిర్దేశించిన ప్రాంతాలకు తరలిస్తుంటారు. కిలోకు సరుకు నాణ్యతబట్టి రూ.5వేలు నుంచి రూ.10వేలు వరకూ వారికి వ్యాపారులు ముట్టచెబుతారు. వ్యాపారులు మాత్రం కిలో రూ.40వేల వరకూ అమ్ముతుంటారని పోలీసులకు పట్టుబడిన వారు చెబుతున్నారు. గంజాయి వ్యాపారులు కొందరి గిరిజనులతో గంజాయిని సాగు చేయించి వారికి రెండింతల డబ్బులు ఇస్తుంటారు. వరికి బదులు పూలమొక్కల చాటున గంజాయి పండిస్తూ లాభాలు అర్జిస్తున్నారు. బ్రోకర్ల వ్యవహారం, వారి వివరాలు పోలీసులకు లభ్యమైనా గిరిజన గ్రామాల్లో వారిని పట్టుకోవడం కష్టసాధ్యమవుతుంది. ఒడిశా, ఆంధ్ర రాష్ట్రాల పోలీసులు, ప్రభుత్వాలు సంయుక్తంగా దాడులు చేస్తే తప్ప అసలు నిందితులు, పండించే రైతులు దొరకడం కష్టమే. కొద్ది రోజుల కిందట గంజాయి రవాణా ముఠా జిల్లా పోలీసులకు దొరికింది. ఆ ముఠా ద్వారా ఆర్.ఉదయగిరి ప్రాంతాల్లో గంజాయి పండించే రైతులు, బ్రోకర్ల వివరాలు లభ్యమయ్యాయి. పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు వారి చిరునామా తప్ప ఒక్కరు కూడా దొరకలేదు. వారం రోజుల పాటు ఆ ప్రాంతంలో నిఘా పెట్టినా వారి ఆచూకీ లభ్యంకాలేదు. దీంతో పోలీసులు వెనుదిరగాల్సి వచ్చింది. సరిహద్దు ప్రాంతాలైన పాతపట్నం, మెళియాపుట్టి, మందస, ఇచ్ఛాపురం, కంచిలి మండలాలతో పాటు ఒడిశా సరిహద్దుల వెంట భారీగా పోలీసులను మోహరించడంతో పాటు అనుమానం వచ్చిన ప్రతీబ్యాగును తనిఖీ చేస్తే కొంతవరకు గంజాయి రవాణాను అరికట్టవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, అందుకు అవసరమైన పోలీసు సిబ్బంది లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. దీనికోసం సచివాలయ పోలీసు వ్యవస్థను వినియోగిస్తే కొంతవరకు ఫలితాలు ఉండవచ్చనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

**గంజాయిపై ఉక్కుపాదం** గంజాయిపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. గంజాయి రవాణా చేసినా, అమ్మినా తీవ్రమైన నేరంగా పరిగణిస్తాం. వీటితో పట్టుబడితే కనీసం పదేళ్ల జైలు, రూ.2 లక్షల అపరాధ రుసుం విధించడం జరుగుతుంది. గంజాయి రవాణా చేసి విలువైన జీవితాన్ని పాడుచేసుకోవద్దు. గంజాయి స్మగ్లర్లకు జైలు శిక్షతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేస్తాం.



## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న: నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ వీర లక్కప్ప



**మడకశిర పల్లె వెలుగు న్యూస్ ఆగస్టు 09:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప అధ్యక్షతన మడకశిర మండలం గోవిందపురం గుండుమల పంచాయతీలలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప, రూరల్ అబ్జర్వర్ మధుమతి రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అలానే నియోజకవర్గ నాయకులు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి , మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీ కవితా సత్యనారాయణ, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు శేషాద్రి, నరసింహ, మల్లి కార్జున గౌడ, సర్పంచులు మెలవాయి రంగనాథ్, ఎంపీటీసీ గోవిందపురం, జయరాం, సీనియర్ నాయకులు వై సి బాలరెడ్డి, జిల్లేడు గుంట మంజునాథ్, టీడీపల్లి రంగనాథ్, నాగభూషణ్ రెడ్డి,నీలకంఠాపురం తిప్పేస్వామి, ఈరే గౌడ్, తిప్పారెడ్డి,నాగేంద్రప్ప, చిత్తయ్య, క ృష? మూర్తి, ఉమేష్, రమేష్,గుండుమల నాగేష్, మంజు, జయరాం, నాగరాజు నాయక్, గంగాధర్, నాగేంద్ర, నారాయణప్ప,విజయ్,చిత్రలింగప్ప, సిద్దేశ్, కుమార్, గోవిందపురం పంచాయితీ గుండుమల పంచాయతీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొనడం జరిగింది.

## యమ్మనూరు కో-ఆ పరేటివ్ సొసైటీ చైర్మన్ గా దేవికారాణి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 9 పల్లె వెలుగు** ఉయ్యాలవాడ మండలం యమ్మనూరు కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా నూతనంగా నియమితురలైన వై దేవికా రాణి. టీడీపీ నాయకులు రమేష్ రెడ్డి. సురేష్ రెడ్డి. శనివారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను. టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలిపి పూలమాలలో శాలువతో సన్మానించారు. కో-ఆపరేటివ్ సొసైటీ గా వై దేవికా రాణిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అభినందించారు.

## తహసిల్దార్ వండాడి గంగయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు ఆగస్టు 9 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు తహసిల్దార్ వండాడి గంగయ్య గారి కుమార్తె వివాహానికి హాజరు అయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన డా. జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు ప్రొద్దుటూరు మండల టీడీపీ కన్వీనర్ బాబుల్ రెడ్డి , షణ్ముఖ రెడ్డి, నవీన్ రెడ్డి, గౌస్, పట్నం మాబాష తదితరులు



## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**కేసముద్రం, ఆగస్ట్ 09(పల్లె వెలుగు** :కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి లో శనివారం యూత్ కాంగ్రెస్ ఆవిరావే దినోత్సవం సందరరేగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు



గొల్లపల్లి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చరణ్, మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మహబూబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ మిట్టగడుపుల యాకూబ్, మండల యూత్ ఉపాధ్యక్షులు సమీర్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి కాసు సతీష్, మండల యువజన నాయకులు కొండేటికళాధర్, హరిక ృష?,అభి,దినేష్, సందీప్, యశ్వంత్ పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 9 పల్లె వెలుగు** కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ. ప్రవీణ్ ఆదేశాలమేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో ప్రతి శనివారం “రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం” నిర్వహించారు. ఆళ్లగడ్డ డీఎస్పీ కే. ప్రమోద్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ సబ్డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. రేవనూరు ,చాగలమర్రి, రుద్రవరం,ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కొవెలకుంట్ల మొదలగు పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ఎస్సైల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించడం జరిగింది. ఆటో డ్రైవర్లకు పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చరాదు ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలకి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలి.డ్రైవర్ సీట్ కు ఇరుపక్కల ప్రయాణికులను కూర్చోబెట్టుకోరాదు..ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగాపూర్వకంగా మెలగాలని, .మహిళలు చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని పోలీసు అధికారులు అవగాహన కల్పించారు.







## అంగరంగ వైభవంగా శ్రీ చింతల ముని దశమి దశమి వేడుకలు

### పాల్గొన్న యువ నాయకులు సిద్ధార్థ నాయుడు, మారుతి నాయుడు

**ఆదోని ప్రతినిధి, ఆగస్టు 9, పల్లె వెలుగు** ఆదోని మండల పరిధిలోని దొడ్డనకేరి గ్రామంలో శ్రీ శ్రీ చింతల మునిస్వామి తాత దశమి వేడుకలు భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. దశమి సందర్భంగా టిడిపి యువ నాయకులు సిద్ధార్థ నాయుడు, మారుతి నాయుడులు పాల్గొన్నారు. వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు పాల్గొని కోరికలను తీర్చుకున్నారు. యువ నాయకులు సిద్ధార్థ నాయుడు, మారుతి నాయుడు కు గ్రామస్తులు శివప్ప, అనుమేష్ యాదవ్, వినయ్ కుమార్ అలాగే పూజారి రమేష్ యాదవులు వారికి శాలువలు కప్పి పూలమాలలు వేసి సత్కరించడం జరిగింది. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎద్దుల దూలం లాగుట పోటీలను అలాగే కబడ్డీ పోటీలను మారుతి నాయుడు సిద్ధార్థ నాయుడును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఏదైనా ఇలాంటి పెద్ద కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఆ గ్రామం ఐక్యత ఉంటేనే ఇలాంటి కార్యక్రమాలు సాధ్యమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ చింతల ముని స్వామి ఆశీస్సులు మాకు లభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు వెంకటేష్ చౌదరి, దొడ్డనగేరి యువ నాయకులు వీరేంద్ర, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# దటీజ్ చింతమనేని ప్రభాకర్





## జోరు వానలో సైతం ట్రాఫిక్ కానిస్టేబుల్ బాధ్యత నిర్వహించిన ఎమ్మెల్యే

**దెందులూరు చీఫ్ బ్యూరో ఆగస్టు 9 పల్లె వెలుగు** చట్ట సభల్లో అతనో సీనియర్ సభ్యుడు - నియోజకవర్గానికి నాయకుడు - ప్రజలెన్నుకున్న పాలకుడు - ప్రభుత్వ వ్యవస్థల పనితీరుకు పర్యవేక్షకుడు - కానీ ప్రజా సమస్యల్లో మాత్రం అతనే తొలి సేవకుడు - ఆయనే దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ప్రజలకు సమస్య ఉంటే వాటి పరిష్కారం కోసం తానే తొలి సేవకుడిగా మారతాననే విషయాన్ని మరోసారి నిరూపించుకున్నారు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ . శనివారం ఉదయం జోరు వాన కురుస్తున్న సమయంలో దెందులూరు మండలం సోమవరపాడు వద్ద అటుగా ప్రయాణిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అక్కడ రోడ్ల మీద ఉన్న గుంతల్లో నీరు పేర్కొని, మోటారు బైక్ లు కార్లు లారీలు అస్తవ్యస్తంగా నిలిచిపోయి అక్కడ ట్రాఫిక్ ఆగిపోయి ప్రజలు ఇబ్బంది పడడం గమనించారు. వెంటనే తన కాన్వాయ్ నుంచి దిగిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎవరూ రావాలని ఎదురు చూడకుండా తానే ఒక ట్రాఫిక్ పోలీస్ గా మారి రోడ్డుకు మధ్యలో నిలబడి ముందుగా భారీ వాహనాలను పక్కకు తప్పించి, ద్విచక్ర వాహనాలను ఒక వైపుగా పోనివ్వడం అదేవిధంగా ఎదురుగా వచ్చే వాహనాలను క్రమబద్ధీకరిస్తూ దాదాపు 20 నిమిషాల పాటు అక్కడ సమయాన్ని కేటాయించి ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ లాగా సమాజసేవకునిగా బాధ్యతలు నిర్వహించి పూర్తిగా ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అదేవిధంగా ఇంతలా ప్రజలు ఇబ్బంది పడడానికి కారణమైన గుంతలను సైతం తన కార్యాలయ సిబ్బంది ద్వారా ఫోటోలు తీయించి వాటిని ప్రాజెక్టు డైరెక్టర్, నేషనల్ హైవే అథారిటీస్ అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి సత్వరమే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని చెప్పి ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే వాటిపై ప్రజలు ఫిర్యాదు చేసే వరకు ఎదురు చూస్తూ కూర్చోకూడదని స్థానిక కూటమి నాయకులు గానీ నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు సిబ్బంది గానీ వాటిని గుర్తిస్తే సత్వరమే వాటిని పరిష్కరించే విధంగా నాయకులు అధికారులు సిబ్బంది కూడా ప్రత్యేక చొరవ చూపాలని, అంతేతప్ప ప్రజలు ఫిర్యాదు చేసినప్పుడు చూద్దామనేటువంటి నిర్లక్ష్య ధోరణిని కూడా ఎవరు పాటించకూడదని, ప్రజలకు అవస్థలు పాలు చేస్తున్న గుంతల సమస్యను పరిష్కరించేలా నేషనల్ హైవే అధికారులు కూడా వెంటనే తగిన చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు...





## ఆదిలోనే సాగునీటి కష్టాలు

- జాడలేని వర్షాలు
- ఎండుతున్న పంట పొలాలు
- నీటి ఇంజన్లతో తడులు అందిస్తున్న రైతులు



జిల్లా రైతాంగాన్ని ఆదిలోనే సాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. 15 రోజులుగా చినుకు జాడ లేక చాలా చోట్ల వరి నారు, పైరు ఎండిపోతుంది. కొందరు రైతులు చెరువులు, బావుల వద్ద నీటి ఇంజన్లను ఏర్పాటు చేసి తడులు అందిస్తూ వాటిని బతికించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు కురవడంతో దుక్కెలు, దమ్ములు, కలుపుతీతలు, నారు వేయడం, విత్తనాలు, ఎరువులు తదితర వాటికోసం రైతులు ఎకరాకు సుమారు రూ.10వేల నుంచి రూ.12 వేల వరకు ఖర్చు చేసి వరి నాట్లు, ఎదలు వేశారు. ఇప్పుడు వానలు ముఖం చాటేయడంతో పాటు వేసవిని తలపించేలా ఎండలతో వరి పైరు ఎండిపోతుంది. వానలు పడకపోతే కష్టమేనని ఆందోళన చెందుతున్నారు. - సరుబుజ్జిలి మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో సుమారు 5,215 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారు. వంశధార కుడి ప్రధాన కాలువ, పిల్ల కాలువల ద్వారా కొన్ని గ్రామాలకు సాగునీరు అందుతుంది. కానీ, ఎగువ ప్రాంతంలో ఉన్న నందికొండ, శ్రీరామవలస, వెన్నెలవలస, తాడికొండ, లక్ష్మీపురం, చిగురువలస, కండగూడ, దకరవలస, సుభద్రాపురం, తమ్మినాయుడుపేట గ్రామాల రైతులకు మాత్రం సాగునీటి కష్టాలు తప్పడం లేదు. కేవలం వర్షాధార భూములు కావడంతో అన్నదాతలు ఆకాశం వైపు చూడాల్సి వస్తోంది. చినుకు రాలకపోవడంతో పొలాలు బీటలు వారి వరి పైరు ఎండిపోతుంది. కొన్ని గ్రామాల రైతులు చెరువులు, వంశధార కుడి ప్రధాన కాలువలకు నీటి ఇంజన్లు ఏర్పాటు చేసి వరి పైరును కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. - గార మండలంలోని శివారు ప్రాంతాలైన గార, వమరవల్లి, కళింగపట్నం, తోనంగి, కొర్ని, కొర్లాం, బూరవల్లి పంచాయతీల రైతులకు సాగునీరు కష్టాలు తప్పడంలేదు ఈ ఏడు పంచాయతీల పరిధిలో సుమారు 12వేల ఎకరాల ఆయకట్టు ఉంది. గతంలో శ్రీకాకుళం గ్రామీణ మండలం బట్టేరు-పొన్నాం గ్రామం వద్ద ఉన్న వంశధార నది నుంచి బైరిదేశి కాలువకు ఓపెన్‌హెడ్ చానల్ ద్వారా పుష్కలంగా సాగునీరు అందేది. వంశధార జలాశయం ప్రారంభమైన తరువాత ఈ ఓపెన్‌హెడ్ చానల్‌ను అధికారులు పట్టించుకోకపోవడంతో శివారు ప్రాంత రైతులకు సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. దీనికి తోడుగా కాలువ పరిస్థితి దారుణంగా తయారైంది. పూడికలు పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో శివారు ప్రాంతానికి అరకొరగానే నీరు చేరుతుంది. తుప్పుపట్టి రంధ్రాలు ఏర్పడిన షట్టర్ల కారణంగా ఆ కాస్త నీరు కూడా భూములకు చేరడం లేదు. దీంతో ఎదలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. - రణస్థలం మండలంలో గత 15 రోజులుగా వర్షాలు కురవకపోవడంతో వరి పొలాలు ఎండుతున్నాయి. మండలంలో ఈ ఏడాది 5వేల ఎకరాల్లో వరిసాగు చేయాల్సి ఉండగా, వర్షాభావంతో ఇప్పటి వరకు 2,500 ఎకరాల్లో మాత్రమే ఉభాలు జరిగాయి. అయితే, ఒకపక్క వర్షాలు కురవక, మరోపక్క తీవ్రమైన ఎండలకు, ఇంకొకపక్క తోటపల్లి సాగునీటి కాలువ ద్వారా నేటికీ నీరు విడుదల కాకపోవడంతో వరి పైరు ఎండిపోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తోటపల్లి కాలువ ద్వారా సాగునీరు విడిచిపెట్టాలని రైతులు కోరుతున్నారు.

**నీరు విడిచిపెట్టాం** రోణంకి దగ్గర ఉన్న బైరి ఓపెన్ హెడ్ చానల్ ద్వారా బైరిదేశి కాలువకు నీరు విడిచిపెట్టాం. ఆదివారం శివారు ప్రాంతానికి నీరు చేరుతుంది. పది రోజుల్లో పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుంది. నరేగా స్కీం ద్వారా అంచనాలు తయారు చేసి, వచ్చే ఏడాదికి పూర్తిస్థాయిలో షట్టర్లు ఏర్పాటు చేస్తాం..

## అనురాగ బంధాన్ని పెంపొందించే రాఖీ పండుగ



సోదరి, సోదరుల మధ్య అనురాగ బంధాన్ని పెంపొందించేది రాఖీ పండుగ అని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళలు శనివారం ఆయనకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. జీవితాంతం సోదర బంధం అండగా ఉండాలని ఆడబిడ్డలు కోరుకుంటారని అన్నారు.

**సెప్టెంబరు 23 నుంచి కొత్తమ్మతల్లి ఉత్సవాలు** కొత్తమ్మతల్లి ఉత్సవాలను సెప్టెంబరు 23 నుంచి మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగ ణంలో అన్ని శాఖ అధికారులతో ఉత్సవాలపై సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉత్సవాల విజయ వంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. అరసవల్లి రథసప్తమి వేడుకలకు దీటుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట డ్రోన్ కెమెరాలు, వీఐపీ గేట్లు, సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాల న్నారు. క్యూలైన్లలో ఎప్పటికప్పుడు పెద్దలకు నీరు, పిల్లలకు పాలు అందేలా చూడాలన్నారు. ఎటువంటి ఘర్షణలు లేకుండా పోలీసు లు, ఆలయ సిబ్బంది, వలంటీర్లు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో ఎన్.క ృష?మూర్తి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, పార్టీ మండల అధ్యక్షుడు బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీజేలు.. యమ డేంజర్!

### డీఆర్‌వలసలో డీజేలను నిషేధిస్తూ ప్రమాణం చేస్తున్న గ్రామస్థులు

### -భారీ శబ్దాలతో ఆరోగ్యానికి పెనుముప్పు.. మృత్యువాత

### -హెచ్చరికలకే పరిమితమైన అధికార యంత్రాంగం

### -కొన్నిచోట్ల స్వఛ్ఛందంగా బ్యాన్ చేస్తున్న యువకులు

### -వినాయక నవరాత్రుల్లో డీజే లేకుండా చేయాలని విన్నపం

డీజే శబ్దాలు ప్రజల ఆరోగ్యానికి పెనుముప్పుగా మారాయి. వాటి నుంచి 60 డెసిబుల్స్‌ను మించి శబ్దం వస్తుండడంతో ప్రజలు వివిధ రుగ్మతల బారిన పడుతున్నారు. ముఖ్యంగా వినికిడి లోపానికి గురవుతున్నారు. కొన్నిసార్లు గుండెపోటుకు గురై ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. -జి.సిగడాం మండలం డీఆర్‌వలస గ్రామంలో డీజేలను నిషేధిస్తూ ఇటీవల గ్రామపెద్దలు, యువత సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇక నుంచి గ్రామంలో ఏ వేడుకల్లోనూ డీజేలు వినియోగించకూడదని నిర?యించారు. అందరూ ఈ నిర?యానికి కట్టుబడి ఉండాలంటూ ప్రమాణం చేశారు. నిబంధనను అతిక్రమిస్తే పోలీసు కేసులు పెడతామని హెచ్చరించారు. -ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన ఓ వివాహ వేడుకలో ఓ యువకుడు పాల్గొన్నాడు. ఊరేగింపులో భాగంగా డీజే సౌండ్ వద్ద డ్యాన్స్ వేశాడు. రాత్రికి ఇంటికి చేరుకున్న ఆయన అస్వస్థతకు గురయ్యాడు. గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. ఆస్పత్రికి తరలించగా చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. - ఇటీవల వినికిడి లోపంతో ఎక్కువ మంది మా ఆస్పత్రికి వస్తున్నారు. అందులో యువత అధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. డీజేల వినియోగం, మితిమీరిన సెల్‌ఫోన్ వినియోగం, బ్లూటూత్, ఈయర్ ఫోన్స్ వాడడం వల్లే చెవికి సంబంధించి రుగ్మతలు ఎక్కువగా ఎదురవుతున్నాయి. ఆస్పత్రికి వచ్చే వారిలో వీటి బాధితులే అధికం.

-**శ్రీకాకుళం నగరానికి చెందిన ఈఎన్‌టీ నిపుణుడు** వేడుక ఏదైనా డీజే శబ్దం సర్వ సాధారణమైంది. పెళ్లిళ్లు, జన్మదినాలు, ర్యాలీలు, వేడుకలు ఇలా ఏ కార్యక్రమం అయినా డీజే మోత మోగాల్సిందే. గతంలో ఎక్కడో పబ్‌లకు పరిమితమైన ఈ సంస్క ృతి ఇప్పుడు మారుమూల పల్లెలకు కూడా పాకింది. ఇప్పటికే వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనం.. శబ్ద కాలుష్యంతో మరింత కలవరపాటుకు గురవుతున్నారు. ప్రస్తుతం శ్రావణమాసం వివాహాలకు తోడు..వినాయక నవరాత్రులు సమీపిస్తుండడంతో ఆందోళనకు గురవుతున్నారు. శబ్దాల మోత తప్పదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా మన చెవులు 120 నుంచి 130 డెసిబుల్స్ మాత్రమే భరించగలవు. అంతకు మించితే పెను ప్రమాదమే. మనం వింటున్న శబ్దం తీవ్రత పెరిగే కొద్దీ రుగ్మతలు ఖాయమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. 60 డెసిబుల్స్‌లోపు శబ్దం వింటే ఎటువంటి ఇబ్బందులుండవు. 100 డెసిబుల్స్ శబ్దం దాటితే గుండె జబ్బులు ఉన్నవారిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. 110 డెసిబుల్స్ దాటితే చికాకుతో పాటు విపరీతమైన కోపం, తలనొప్పి వస్తుంది. 120 డెసిబుల్స్ దాటితే చిరాకు, చర్మంపై రోమాలు నిక్కపొడుచుకోవడం, విపరీతమైన తలబాధ వస్తుంది. 160 డెసిబుల్స్ దాటితే చెవుల్లో వినికిడి కణాలపై ప్రభావం చూపుతాయి. నరాలు దెబ్బతిని పాక్షిక వైకల్యం కలుగుతుంది. 190 డెసిబుల్స్ శబ్దం దాటితే కర?భేరి పగిలిపోతోంది. శాశ్వతంగా వినికిడి శక్తి కోల్పోతారు. పూర్వపు స్థితి రావడం చాలా కష్టం. **సరికొత్తగా సిస్టమ్స్..** జిల్లాలో డీజేలను రకరకాల రీతిలో నిర్వాహకులు తీర్చిదిద్దుతున్నారు. చివరకు డ్యాన్స్ వేసే యువత నీటి పాటల కోసం ఏకంగా స్ప్రింకర్ల మాదిరిగా ఏర్పాటు చేస్తున్నారు. వాటిలోనే రసాయనాలతో కూడిన రంగు నీరును కలుపుతున్నారు. ఇది ఏమాత్రం కంటిలోకి వెళ్లినా ప్రమాదకరమే. డీజేల నిర్వాహకులు కానీ..శుభకార్యాల పెద్దలు కానీ పట్టించుకోవడం లేదు. డీజే బాక్సుల నుంచి వచ్చే వైబ్రేషన్ చాలా ప్రమాదకరం. ముఖ్యంగా వ ృద్ధులు, చిన్నారులు, దీరకాలిక రుగ్మతలు ఉన్నవారిపై విపరీతంగా ప్రభావం చూపిస్తుంది. ఆ వైబ్రేషన్‌తో నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది. మెదడుకు రక్త సరఫరా తగ్గిపోతుంది. గుండెకు రక్తం సరఫరా చేసే నాళాలు మూసుకుపోతాయి. గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గర్భిణులకు సైతం డీజే వైబ్రేషన్స్ ప్రమాదకరమే. అధిక శబ్దాలు వింటే గర్భస్థ పిండంపై పెను ప్రభావం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే అటువంటి ప్రమాదకరమైన డీజేలను నిషేధించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

**చర్యలు తీసుకోకుంటే ప్రమాదమే..** శ్రావణమాసం కావడంతో ప్రస్తుతం జిల్లాలో వివాహాలతో పాటు శుభకార్యాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ నెల 28న వినాయక నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. దీంతో ఇప్పటి నుంచే మండపాల నిర్వహణ, భారీ విగ్రహాల ఏర్పాటు, డీజేలు, మైకులకు హడావుడి చేస్తుంది యువత. ఇటువంటి సమయంలోనే పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టకపోతే ఇబ్బందికర పరిస్థితులు తప్పవు. డీజే సౌండ్ సిస్టమ్‌తో కలుగుతున్న అనర్థాలను గుర్తించి ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల్లో వాటిని నిషేధించాలి. నివాసిత ప్రాంతాలు, వ్యాపార సముదాయాల్లో సౌండ్ సిస్టమ్స్ సామర్థ్యాలను తగ్గించాలి. పరిశ్రమల్లో పనిచేసే చోట సైతం యంత్రాల నుంచి శబ్ద కాలుష్యం వస్తుంది. అటువంటిచోట కార్మికులు, ఉద్యోగులకు ఇయర్ మాస్కులతో పాటు బడ్స్ ఇవ్వాలి. గుండె సంబంధిత సమస్యలు ఉన్న వారు డీజే సిస్టమ్స్ వద్దకు అస్సలు వెళ్లకూడదు. అసౌకర్యం కలిగించే శబ్దాలు వినకుండా చెవుల్లో బడ్స్, దూది పెట్టుకోవాలి.

**డీజేలపై నిషేధం..** జిల్లాలో డీజేల వినియోగం నిషేధం. వివాహాలు, శుభకార్యాల్లో డీజేల శబ్దంతో ఇబ్బందులు తెచ్చిపెడుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి.

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి





తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది** 'ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం%ొా%అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలనుకున్నా వాతావరణం అనుకూలించక రాలేకపోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అదుతేం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. విత్తన పండుగలు, సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్** 'గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఏఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు చత్తీస్గఢ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం' అని సీఎం హామీ ఇచ్చారు.

**మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు** 'మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అదుతేలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

**గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు**

'ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్** 'అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే 1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రోడ్ల నిర్మాణంతో గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం** 'ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. వీటిలో పాడేరు%--%గొండిగూడ, కొయ్యూరు%--%చాప్రతిపాలెం, చింతపల్లి, రంపచోడవరం%--%కొయ్యూరు %చీఎ--516జు% విస్తరణ పనులు, రాయపూర్%--%విశాఖపట్నం సెక్షన్ %చీఎ--130జణ%, భద్రాచలం%--%కుంట%చీఎ--%30 సెక్షన్, లంబసింగి%--%పాడేరు, చింతూరు%--%మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి' అని సీఎం తెలిపారు.

**విజయవాడ, తిరుపతి, విశాఖలో స్టడీ సర్కిళ్లు** 'పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటీడీఏ రంపచోడవరంలోని వై రామవరం మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభచించాలని నిర?యం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకి తెస్తాం.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ హామీల అమలు

'ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

**గిరిజన యూనివర్సిటీని పూర్తి చేస్తాం**

1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటీడీఏలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరిగతగతిన పూర్తిచేస్తాం.' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి**

అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారుచేస్తాం. రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తాం. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నాం.

స్థానికంగా మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విశాఖ జిల్లాలో గిరిజనులందరికీ గ్రామీణ ఆవాజ్ యోజన కింద 54 వేల ఇళ్లు మంజూరు చేస్తాం. బాబాయిని చంపి నెపం నాపై వేద్దామని కుట్ర చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వను. వారి ముసుగులు తొలగించి మీకు రక్షణ కల్పిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.





## పులివెందుల ఉప ఎన్నిక రగడ... విజయవాడలో ఈసీ కార్యాలయం ఎదుట వైసీపీ నేతల ధర్నా

**పులివెందుల జడ్పీ ఉప ఎన్నికలో పోలీసుల తీరుపై నిరసన**

**పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు**

**తమ నాయకులపై దాడులను పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శ**

**పోలీసులు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని ధ్వజం**

పులివెందుల నియోజకవర్గంలో జరుగుతున్న జిల్లా పరిషత్ ఉప ఎన్నికల్లో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ నాయకులు విజయవాడలో ఆందోళనకు దిగారు. పోలీసుల తీరుకు నిరసనగా రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ, పులివెందులలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ప్రత్యర్థులు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఫిర్యాదులు చేసినా స్వీకరించకుండా, బాధితులనే భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు పూర్తిగా అధికార పార్టీకి కొమ్ముకాస్తూ, శాంతిభద్రతలను గాలికొదిలేశారని వారు ధ్వజమెత్తారు. ఉప ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పోలీసులు విఫలమయ్యారని వైసీపీ నేతలు విమర్శించారు. తమ నాయకులపై జరుగుతున్న దాడులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని వారు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. పోలీసుల పక్షపాత వైఖరిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని వారు కోరారు. ఈ ధర్నాతో ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## హైదరాబాద్ లో మళ్లీ వాన



భాగ్యనగరాన్ని శనివారం రాత్రి కూడా భారీ వర్షం ముంచెత్తింది. ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరం అస్తవ్యస్తమైంది. ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. పెద్ద అంబర్‌పేట్ నుంచి ఎల్బీనగర్ మీదుగా నగరంలోకి వచ్చే మార్గాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. శనివారం సాయంత్రం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, వనస్థలిపురం, నాగోల్, ఉప్పల్, ఎల్బీనగర్, బీఎన్ రెడ్డి నగర్ వంటి శివారు ప్రాంతాల్లో అతి భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నాదర్‌గుల్‌లో 80 మి.మీ., హయత్‌నగర్‌లో 75 మి.మీ. చొప్పున వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. ఈ భారీ వర్షానికి సైదాబాద్‌లోని రెడ్డి కాలనీ పూర్తిగా నీట మునిగింది. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో స్థానికులు బయటకు రాలేక తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. భాగ్యలత వద్ద కూడా రోడ్డుపై నీరు నిలవడంతో వాహనాలు నత్తనడకన కదిలాయి.

నగరంలోని సికింద్రాబాద్, తార్నాక, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మియాపూర్, గచ్చిబౌలి, మెహిదీపట్నం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కోఠి, అబిడ్స్ సహా దాదాపు అన్ని ప్రధాన ప్రాంతాల్లో వర్షం ప్రభావం చూపింది. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో అనేక చోట్ల జనజీవనం స్తంభించింది. సమాచారం అందుకున్న అధికారులు, సహాయక చర్యలు చేపట్టి, వరద నీటిని తొలగించే పనుల్లో నిమగ్నమయ్యారు.

## ట్రంప్-పుతిన్ చర్చలను స్వాగతించిన భారత్

**అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య కీలక సమావేశం**

**ఆగస్ట్ 15న అలస్కాలో భేటీ కానున్న ట్రంప్, పుతిన్**

**ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై చర్చించే అవకాశం**

**భేటీని స్వాగతించిన భారత విదేశాంగ శాఖ**

**రష్యా చమురు కొనుగోలుపై భారత్‌కు సుంకాల ఊరట లభించే ఛాన్స్**

**సమావేశానికి ముందు ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడిన పుతిన్**

ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఆగస్ట్ 15న అలస్కాలో ఈ భేటీ జరగనున్నట్లు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. గత కొంతకాలంగా ఉద్రిక్తంగా ఉన్న ఉక్రెయిన్ యుద్ధానికి ఈ సమావేశం ఒక ముగింపు పలుకుతుందని ప్రపంచ దేశాలు ఆశిస్తున్నాయి. గత మూడు రోజులుగా చోటుచేసుకున్న వేగవంతమైన పరిణామాల అనంతరం ఈ భేటీ ఖరారైంది. "ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమావేశం ఆగస్ట్ 15, శుక్రవారం నాడు అలస్కాలో జరుగుతుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. ఈ సమావేశం భారత్‌కు కూడా ఎంతో కీలకం కానుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాషింగ్టన్, భారత్‌పై విధించిన 25 శాతం అదనపు సుంకాల భవిష్యత్తు ఈ భేటీతో తేలే అవకాశం ఉంది. ఈ పరిణామాన్ని భారత్ మనసూర్తిగా స్వాగతించింది. అమెరికా, రష్యా మధ్య కుదిరిన ఈ అవగాహనను అభినందిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. "ఈ సమావేశం ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికి, శాంతికి అవకాశాలు కల్పిస్తుందని ఆశిస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీ అనేకసార్లు చెప్పినట్లుగా 'ఇది యుద్ధాల యుగం కాదు'" అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. శిఖరాగ్ర సమావేశానికి ముందు రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీతో శుక్రవారం సాయంత్రం ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ అంశంపై అమెరికాతో జరిగిన చర్చల వివరాలను ఆయన మోదీకి వివరించారు. భారత్-రష్యా మధ్య ఉన్న ప్రత్యేక భాగస్వామ్యం దృష్ట్యా, అమెరికా అధ్యక్షుడి ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్‌తో జరిగిన సమావేశంలోని కీలక అంశాలను పుతిన్ పంచుకున్నారని రష్యా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. పుతిన్ అందించిన వివరాలకు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోదీ, వివాదానికి శాంతియుత పరిష్కారం కనుగొనాలన్నదే భారత్ స్థిరమైన వైఖరి అని పునరుద్ఘాటించారు. ఈ సమావేశానికి ట్రంప్ ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్, పుతిన్‌తో మాస్కోలో జరిపిన చర్చలే పునాది వేశాయి. ఈ చర్చల అనంతరం ట్రంప్ మాట్లాడుతూ, పుతిన్‌తో సానుకూల చర్చలు జరిగాయని, శాంతి నెలకొనేందుకు మంచి అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇరు దేశాల ప్రయోజనాల కోసం కొన్ని భూభాగాల మార్పిడి కూడా ఉండొచ్చు" అని ట్రంప్ వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.




## హమాలీల పొట్ట కొట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

బేవరేజస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాట్లింగ్ యూనిట్ ను విభజించి ఇక్కడి హమాలీల పొట్టకొట్ట వద్దని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు అన్నారు. ఈ మేరకు శనివారం మెడకు ఉరితాళ్లు బిగించుకుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎచ్చెర్లలో యూనిట్ ఏర్పాటు సమయంలో దళితులు తమ భూములను ఇచ్చా రని, అప్పటి నుంచి వారే హమాలీలుగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పుడు ఈ యూనిట్‌ను విభజించి టెక్కలిలో మరో కేంద్రం ఏర్పాటు వల్ల ఇక్కడి హమాలీలు జీవనాధారం కోల్పోతారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకుని హమాలీలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో హమాలీల యూనియన్ నాయకులు దుప్పాడ బంగార్రాజు, టి.రామా రావు, ఎం.సురేష్, నిడిగింట్ల రమణ, బోనెల రాము, లింగాల రాము, గురుమూర్తి, సీతారాం తదితరులు పాల్గొన్నారు. ఫ సమస్యను పరిష్కరించాలని కోరుతూ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావులను హమాలీలు కలిసి విన్నవించారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ మెండ రాజారావు, మాజీ ఉప సర్పంచ్ మూకళ్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## వ్యభిచార ముఠా చెరలోని బంగ్లా బాలికకు విముక్తి

పాఠశాలకు వెళ్లి వచ్చే దారిలో పరిచయమైన మహిళ మాయమాటలు నమ్మి దేశం కానీ దేశమొచ్చి వ్యభిచార కూపంలో ఇరుక్కొని ఆరు నెలలుగా నరకయాతన అనుభవిస్తోన్న ఓ బంగ్లాదేశీ బాలికను హైదరాబాద్ పోలీసులు రక్షించారు. ఆ బాలికతో బలవంతంగా వ్యభిచారం చేయించిన బండ్లగూడ ఇస్మాయిల్‌నగర్‌కు చెందిన హాజిరా బేగం(41), మెహదీపట్నం మురాద్‌నగర్‌కు చెందిన షహనాజ్ ఫాతిమా (32), హాఫిజ్ బాబానగర్ సీ బ్లాక్‌కు చెందిన మహ్మద్ సమీర్(23)ను అరెస్టు చేశారు. చాంద్రాయణగుట్ట ఏసీపీ ఏ.సుధాకర్ కేసు వివరాలను వెల్లడించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు చెందిన బాధిత బాలిక(15) తొమ్మిదో తరగతి విద్యార్థిని. రోజూ పాఠశాలకు వెళ్లొచ్చే క్రమంలో రూప అనే మహిళతో ఆమెకు పరిచయమైంది. కొద్దిరోజుల్లోనే బాలికకు దగ్గరైన రూప.. తనతో వస్తే భారత్‌లోని పర్యాటక ప్రదేశాలను చూపిస్తానని నమ్మబలికింది. తల్లిదండ్రులు, స్నేహితులకు విషయం చెప్పవద్దని చెప్పింది. రూప మాటలు నమ్మిన బాధిత బాలిక ఆమె వెంట వచ్చేందుకు సిద్ధమైంది. దీంతో ఓ రోజు తల్లీకూతుళ్లమంటూ రూప, బాధిత బాలిక అర్ధరాత్రి వేళ ఓ పడవలో నదిని దాటి కోల్‌కతా చేరుకున్నారు. అక్కడి నుంచి రైలు మార్గంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ వచ్చారు. అనంతరం వ్యభిచారం నిర్వహించే మెహదీపట్నానికి చెందిన షహనాజ్ ఫాతిమాకు ఆ బాలికను అప్పగించి రూప వెళ్లిపోయింది. ఆ మరుసటి రోజు షహనాజ్ ఆ బాలికను హాజిరా బేగంకు అప్పగించింది. కొద్దిరోజులు బాలికను ఇంట్లో బంధించిన హాజీరా.. నువ్వు అనుమతులు లేకుండా భారత్‌లోకి వచ్చావు, ఎవరికైనా తెలిస్తే జైలుకి వెళతావు.. అంటూ భయపెట్టి బలవంతంగా వ్యభిచారంలోకి దింపింది. అనంతరం మహ్మద్ సమీర్ ఆటోలో నిత్యం విటుల వద్దకు పంపించేంది. ఇలా, ఆరు నెలలుగా నరకయాతన అనుభవిస్తున్న బాలిక.. రోజు ఆటోలో వెళ్లేటప్పుడు ఓ పోలీసుస్టేషన్‌ను చూసేది. ఈ క్రమంలో శుక్రవారం ఆటోలో నుంచి దూకి పోలీసుస్టేషన్‌లోకి పరుగుతీసి తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసులకు చెప్పి సాయం కోరింది. బాలిక ఇచ్చిన సమాచారం మేరకు మురాద్‌నగర్‌లోని షహనాజ్ ఫాతిమా స్థావరంపై దాడి చేసిన పోలీసులు అక్కడ పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు మహిళలను గుర్తించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: